అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

RNI TELTEL/2021/81079
B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :234 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ శనివారం- 28 - ఫిబ్రవరి - 2026

## బొత్స త్వరగా కోలుకోవాలన్న పవన్ కల్యాణ్



బొత్స అస్వస్థతకు గురయ్యారని తెలిసి బాధపడ్డాను
ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థన
ఓ ప్రకటన విడుదల చేసిన డిప్యూటీ సీఎం

అమరావతి : వైసీపీ మాజీ మంత్రి, మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్టు వార్తలు రావడం తెలిసిందే. దీనిపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. బొత్స సత్యనారాయణ త్వరగా కోలుకోవాలంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. “శాసనమండలి ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ త్వరగా ఆరోగ్యవంతులు కావాలని ఆకాంక్షిస్తున్నాను. మిగతా..2లో

## బస్తీల బాట పట్టిన కిషన్ రెడ్డి



బౌద్ధనగర్, సీతాఫల్‌మండి, మెట్టుగూడ డివిజన్లలో పర్యటించిన కిషన్ రెడ్డి
బస్తీ వాసుల కష్టాలను అడిగి తెలుసుకున్న కేంద్ర మంత్రి
మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం వద్దని అధికారులకు ఆదేశం

హైదరాబాద్ : సికింద్రాబాద్ నియోజకవర్గంలోని బౌద్ధనగర్, సీతాఫల్‌మండి, మెట్టుగూడ డివిజన్లలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఈరోజు పర్యటించారు. గల్లీ గల్లీ తిరుగుతూ బస్తీ వాసుల కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకున్న ఆయన, మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహించవద్దని అధికారులను ఆదేశించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... జీహెచ్‌ఎంసీని మూడు ముక్కలు చేయాలనే కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంపై మండిపడ్డారు. బీజేపీని రాజకీయంగా దెబ్బతీసి, నగరాన్ని మజ్లిస్ పార్టీకి అప్పగించేందుకే మిగతా..2లో

## రేవంత్ రెడ్డికి బండి సంజయ్ బహిరంగ లేఖ



- ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ హామీని నిలబెట్టుకోవడం లేదన్న బండి సంజయ్
- రైతు భరోసా నిధులపై మీ మాట మీరే విస్మరిస్తారా అని ప్రశ్న
- రైతు భరోసా నిధులు విడుదల చేయకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరిక

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ బహిరంగ లేఖ రాశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ హామీని నిలబెట్టుకోవడం లేదని ఆ లేఖలో విమర్శించారు. ఎన్నికలకు ముందు హామీలివ్వడం, ఆ తర్వాత మాట తప్పడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. రైతు భరోసా నిధులు ఇప్పటి వరకు జమ చేయలేదని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలు పూర్తికాగానే రైతు భరోసా నిధులు వేస్తామని మిర్యాలగూడ వేదికగా మిగతా..2లో

## సీఎం రేవంత్‌రెడ్డితో ముగిసిన
# మాజీ మావోయిస్టు నేతల భేటీ

- సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయిన మాజీ మావోయిస్టులు
- దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి, నూనె నరసింహారెడ్డి, సుజాతక్క, దామోదర్, చంద్రన్న
- కీలక ప్రాధాన్యత సంతరించుకున్న సమావేశం



హైదరాబాద్: సచివాలయంలోని సీఎం రేవంత్ రెడ్డితో ఆరుగురు మాజీ మావోయిస్టు నేతల భేటీ ముగిసింది. సీఎం రేవంత్‌రెడ్డితో కీలక చర్చలు జరిపారు. పొలిటికల్ ఎజెండాపైన పలు రకాలుగా దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి, నూనె నరసింహారెడ్డి, సుజాతక్క, దామోదర్, చంద్రన్నలు చర్చలు జరిపినట్లు సమాచారం. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, ఇంటెలిజెన్స్ ఏడీజీ విజయ్ కుమార్, స్పెషల్ బ్రాంచీ ఐజీ సుమతి పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో స్పీకర్‌ను కలిసిన మల్లు భట్టివిక్రమార్క, శ్రీధర్ బాబు

- మర్యాదపూర్వకంగా సభాపతిని కలిసిన తెలంగాణ మంత్రులు
- మార్చి 5న జరగనున్న కుమారుడి వివాహానికి ఆహ్వానించిన భట్టివిక్రమార్క
- అంతకుముందు, కనకదుర్గమ్మను దర్శించుకున్న భట్టివిక్రమార్క



హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడిని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మిగతా..2లో

## ఏపీకి మరో భారీ పరిశ్రమ.. దేశంలోనే తొలి ఎలక్ట్రికల్ స్టీల్ ప్లాంట్



- ఏపీకి రానున్న దేశంలోనే తొలి అమోర్ఫస్ ఎలక్ట్రికల్ స్టీల్ ప్లాంట్
- తిరుపతి జిల్లా శ్రీసిటీలో రూ.1350 కోట్ల పెట్టుబడి
- అమెరికా-జపాన్ సంయుక్త సంస్థ ప్రొటీరియల్ ఆధ్వర్యంలో ఏర్పాటు
- 2026 అక్టోబర్ నాటికి ఉత్పత్తి ప్రారంభం లక్ష్యం
- ఈ ప్రాజెక్టుతో సుమారు 200 మందికి ప్రత్యక్ష ఉపాధి

## ఢిల్లీలో ఇప్పుడు ఎన్నికలు పెడితే బీజేపీకి 10 సీట్లు దాటితే రాజకీయాలు వదిలేస్తా‘

- ఆప్ నేతలపై తప్పుడు కేసులు పెట్టారు- సీబీఐ విచారణ తీరును కోర్టు తప్పుపట్టింది
- కోర్టు చరిత్రాత్మక తీర్పునిచ్చింది
- కేజ్రీవాల్ కీలక వ్యాఖ్యలు



ఢిల్లీ : ఢిల్లీ రాజకీయాల్లో మరోసారి వేడి పెరిగింది. ఢిల్లీ మద్యం విధానం కేసులో కోర్టు నుంచి ఊరట లభించిన నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తమ పార్టీని రాజకీయంగా నశింపజేయాలనే ఉద్దేశంతోనే తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు. అంతేకాదు, ఢిల్లీలో తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని, అందులో భారతీయ జనతా పార్టీ 10 సీట్లకంటే ఎక్కువ గెలిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు.

### నిజాయతీపై మచ్చ వేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర

శుక్రవారం మీడియాతో మాట్లాడిన కేజ్రీవాల్, మద్యం విధానం కేసులో మిగతా..2లో

## దేశాభివృద్ధికి పరిశ్రమలు, పెట్టుబడులు ముందుకు రావాలి

- ప్రభుత్వం, పరిశ్రమలు, విజ్ఞాన భాగస్వాములు కలిసినప్పుడే సంస్కరణలు ఫలితాలుగా మారుతాయన్న మోదీ
- గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసిందన్న ప్రధాని



ఢిల్లీ : దేశాభివృద్ధికి పరిశ్రమలు, పెట్టుబడులు, ఆవిష్కరణలతో ముందుకు రావాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఆయా పరిశ్రమలకు ఆర్థిక సంస్థలు ఆచరణాత్మక పరిష్కారాలతో అండగా నిలిచి మార్కెట్ నమ్మకాన్ని పెంచాలని సూచించారు. ‘వికసిత్ భారత్‘ కోసం సాంకేతికత, సంస్కరణలు, ఆర్థికం అనే అంశంపై నిర్వహించిన బడ్జెట్ అనంతర వెబినార్‌లో ప్రధాని మోదీ ప్రసంగించారు. ప్రభుత్వం, పరిశ్రమలు, విజ్ఞాన భాగస్వాములు కలిసినప్పుడే సంస్కరణలు ఫలితాలుగా మారుతాయని మోదీ పేర్కొన్నారు. కాగితంపై ఉన్న ప్రకటనలు క్షేత్రస్థాయిలో విజయాలుగా మిగతా..2లో

## రాష్ట్రానికి మరో కీలక కంపెనీ - తొలిదశలో 77 మిలియన్ డాలర్ల పెట్టుబడి



- తొలిదశలో 77 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్న సంస్థ
- తొలిదశలో ఏటా 30 వేల టన్నులు ఉత్పత్తి చేయనున్న ప్లాంట్
- ప్రొటీరియల్ సంస్థ ఛైర్మన్ శాన్ స్టాక్ తో ముఖాముఖి

అమరావతి : రాష్ట్రంలో పెట్టుబడులను ఆహ్వానించేందుకు కూటమి సర్కార్ చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. ఇప్పటికే ఎన్నో కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెడతామని ప్రకటించాయి.

# ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు క్లీన్‌చిట్...

- అప్రూవర్ వాంగ్మూలంపై మాత్రమే కేసు నమోదు చేయడాన్ని ఖండించిన న్యాయస్థానం...
- సీబీఐ దర్యాప్తుపై కోర్టు తీవ్ర వ్యాఖ్యలు...ప్రత్యక్ష ఆధారాలు లేవని స్పష్టం...
- లిక్కర్ కేసులో ఉన్న 23 మందిపై అభియోగాలు రద్దు...
- రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధంగా వ్యవహరించరాదని కోర్టు హెచ్చరిక...
- సత్యమేవ జయతే” అంటూ ఎక్స్‌లో స్పందించిన కల్వకుంట్ల కవిత...








ఢిల్లీ,ఫిబ్రవరి 27 (ఆకాంక్ష): దేశ రాజకీయాలను కుదిపేసిన ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు పూర్తి స్థాయి విముక్తి లభించింది. ఈ కేసును పూర్తిగా మూసివేస్తూ ఢిల్లీ రౌజ్ అవెన్యూ ప్రత్యేక కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న మొత్తం 23 మందిపై నమోదైన అభియోగాలను రద్దు చేస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేయడంతో దేశవ్యాప్తంగా ఈ తీర్పు రాజకీయంగా, న్యాయపరంగా విస్తృత చర్చకు దారి తీసింది. ఈ కేసులో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి మనిష్ సిసోడియా, మాజీ ఎమ్మెల్సీ కవితతో పాటు పలువురు కీలక వ్యక్తులు నిందితులుగా ఉన్నారు. అయితే కోర్టు తుది విచారణ అనంతరం అందరినీ డిశ్చార్జ్ చేస్తూ కేసును పూర్తిగా కొట్టివేసింది. ప్రత్యేక న్యాయమూర్తి జితేంద్ర సింగ్ తన తీర్పులో కీలక వ్యాఖ్యలు చేశారు. సీబీఐ దర్యాప్తులో ప్రాథమికంగా అవసరమైన ప్రత్యక్ష ఆధారాలు ఎక్కడా కనిపించలేదని, కేవలం అప్రూవర్ ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా కేసు నమోదు చేసి, అదే ఆధారంగా దర్యాప్తును కొనసాగించడం న్యాయసమ్మతం కాదని ఆయన స్పష్టం చేశారు. ఈ కేసును విచారణ చేసిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) 23 మంది నిందితులపై నేరాన్ని నిరూపించే స్థాయిలో ఎటువంటి స్పష్టమైన ఆధారాలు సమర్పించలేక మిగతా..2లో

## ఉత్తరాంధ్రకు మరో భారీ ఔషధ తయారీ కంపెనీ.. నారా లోకేశ్ చేతులమీదుగా శంకుస్థాపన



- రాంబిల్లి సెజ్‌లో బ్లూ జెట్ హెల్త్‌కేర్
- రూ.2,300 కోట్ల పెట్టుబడితో భారీ పరిశ్రమ
- ఈ ప్రాజెక్టు ద్వారా 1,750 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు
- మొత్తం 102.48 ఎకరాల భూమిని కేటాయించిన ప్రభుత్వం

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ దిశగా కూటమి ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దే ప్రణాళికల్లో భాగంగా మరో భారీ పరిశ్రమ ఏర్పాటవుతోంది. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలంలోని ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్)లో మిగతా..2లో

విజేత



**మొదటి పేజీ తరువాయి**

## ఉత్తరాంధ్రకు మరో భారీ ఔషధ తయారీ కంపెనీ..
# నారా లోకేశ్ చేతులమీదుగా శంకుస్థాపన

ప్రముఖ ఔషధ తయారీ సంస్థ బ్లూ జెట్ హెల్త్‌కేర్ లిమిటెడ్ (బీజేహెచ్ఎల్) తన తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. రూ.2,300 కోట్ల భారీ పెట్టుబడితో రానున్న ఈ పరిశ్రమకు రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ రేపు (ఫిబ్రవరి 28) శంకుస్థాపన చేయనున్నారు. మహారాష్ట్ర కేంద్రంగా పనిచేస్తున్న బ్లూ జెట్ హెల్త్‌కేర్, శాస్త్ర ఆధారిత ప్రత్యేక ఔషధాలు, ఆరోగ్య సంరక్షణ ఉత్పత్తుల తయారీలో జాతీయ స్థాయిలో మంచి పేరున్న సంస్థ. ఈ సంస్థ రాంబిల్లి సెజ్‌లో ఫార్మాస్యూటికల్, ఇంటర్మీడియట్, కాంట్రాక్ట్ డెవలప్‌మెంట్ తయారీ యూనిట్‌ను నెలకొల్పనుంది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు కోసం ప్రభుత్వం అనకాపల్లి జిల్లా, రాంబిల్లి మండలం, జడ్.చింతువ రెవెన్యూ పరిధిలోని సీతపాలెం వద్ద 102.48 ఎకరాల భూమిని కేటాయించింది. ఎకరాకు రూ.40 లక్షల చొప్పున భూమిని కేటాయించడంతో పాటు పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన అదనపు ప్రోత్సాహకాలను కూడా మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. సంస్థ మొత్తం రూ.2,300 కోట్ల పెట్టుబడిని దశల వారీగా పెట్టనుంది. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా 1,750 మందికి ఉద్యోగాలు లభిస్తాయని అంచనా. 2028-29 ఆర్థిక సంవత్సరం నాటికి పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించాలని బ్లూ జెట్ హెల్త్‌కేర్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ భారీ పెట్టుబడి రాకతో స్థానిక పారిశ్రామిక వాతావరణం మరింత బలోపేతం అవుతుందని నిపుణులు భావిస్తున్నారు. అంతేకాకుండా, ప్రధాన పరిశ్రమకు అనుబంధంగా అనేక చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటై పరోక్షంగా మరికొందరికి ఉపాధి లభిస్తుంది. ఈ ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధునాతన ఫార్మాస్యూటికల్ తయారీ రంగంలో ఒక కీలక గమ్యస్థానంగా మారుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

## ఏపీకి మరో భారీ పరిశ్రమ..
# దేశంలోనే తొలి ఎలక్ట్రికల్ స్టీల్ ప్లాంట్

అమరావతి : ఏపీ పారిశ్రామిక ప్రగతిలో మరో కీలక ముందడుగు పడింది. దేశంలోనే మొట్టమొదటి అమోర్ఫస్ ఎలక్ట్రికల్ స్టీల్ ప్లాంట్‌ను ఏపీలో ఏర్పాటు చేయనున్నారు. అమెరికా-జపాన్ దేశాలకు చెందిన ప్రొటీరియల్ అనే సంయుక్త సంస్థ ఈ ప్రాజెక్టును తిరుపతి జిల్లాలోని శ్రీసిటీలో స్థాపించనుంది. రూ.1350 కోట్ల భారీ పెట్టుబడితో 'మెట్‌గ్లాస్ ఇండియా' పేరుతో ఈ ప్లాంట్‌ను నిర్మించనున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఈ స్టీల్ ప్లాంట్‌ను ప్రొటీరియల్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో అభివృద్ధి చేయనున్నారు. ఇక్కడ అత్యాధునిక జపాన్ టెక్నాలజీని ఉపయోగించి అల్లాయ్ రిబ్బన్‌ను ఉత్పత్తి చేస్తారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా సుమారు 200 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. తొలిదశలో ఏటా 30 వేల టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాంట్‌ను ప్రారంభించనున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం 2026 అక్టోబర్ నాటికి పూర్తి చేసి, కార్యకలాపాలు ప్రారంభిస్తామని ప్రొటీరియల్ సంస్థ సీఈవో శాన్‌స్టాక్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పారిశ్రామిక విధానాలు, అందిస్తున్న ప్రోత్సాహకాల వల్లే తాము ఇక్కడ పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఈ స్టీల్ ప్లాంట్ రాకతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని భావిస్తున్నారు.

## ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో స్పీకర్‌ను
# కలిసిన మల్లు భట్టివిక్రమార్క, శ్రీధర్ బాబు

తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. వీరు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో అయ్యన్నపాత్రుడిని కలిశారు. ఈ సందర్భంగా తన కుమారుడు సూర్యవిక్రమాదిత్య వివాహానికి రావాల్సిందిగా భట్టి ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం వారు కాసేపు ముచ్చటించుకున్నారు. కాగా, మార్చి 5వ తేదీన హైదరాబాద్‌లో భట్టివిక్రమార్క తనయుడి వివాహం జరగనుంది. అంతకుముందు, ఆయన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఉదయం మల్లు భట్టివిక్రమార్క బెజవాడ కనకదుర్గమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, అర్చకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. దర్శనం అనంతరం భట్టివిక్రమార్కకు పండితులు వేదాశీర్వచనం అందించారు. అమ్మవారి ప్రసాదం, చిత్రపటాన్ని అందజేశారు.

# రేవంత్ రెడ్డికి బండి సంజయ్ బహిరంగ లేఖ

ఫిబ్రవరి 4న మీరే ప్రకటించారు, మీ మాటను మీరే విస్మరిస్తే ఎలా అని ముఖ్యమంత్రిని నిలదీశారు. లక్షలాది మంది రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. మూడో విడతతో కలిపి రూ.27 వేల కోట్ల బకాయిలు ఇవ్వాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. తక్షణమే రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని అన్నారు. నిధులు విడుదల చేయకుంటే బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. పేదల ఇళ్లను కూల్చడంలో రేవంత్ రెడ్డి ఉత్సాహం చూపిస్తున్నారని బండి సంజయ్ మండిపడ్డారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలులో కేసీఆర్‌ను మించిపోయారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరిపించే దమ్ము ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# బస్తీల బాట పట్టిన కిషన్ రెడ్డి

ఈ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఎంఐఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజల సమస్యలను గాలికొదిలేశాయని విమర్శించారు. నగరంలో తాగునీటి ఎద్దడి ప్రారంభమైందని, వర్షపు నీటి కాలువల్లో పూడిక తీయకుండానే కాంట్రాక్టర్లు బిల్లులు డ్రా చేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రజల ఆరోగ్యంతో ఆడుకోవద్దని, సీఎం రేవంత్ రెడ్డి వెంటనే ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి పెండింగ్ సమస్యలపై వెంటనే నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీ పాలకవర్గం రద్దయిన నేపథ్యంలో, తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## బొత్స అస్వస్థతకు గురయ్యారని తెలిసి బాధపడ్డాను

బొత్స సత్యనారాయణ అస్వస్థతకు గురయ్యారని తెలిసి బాధపడ్డాను. ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు అందించాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాను" అని తన ప్రకటనలో పేర్కొన్నారు.

# న్యాయవ్యవస్థపై దాడి



న్యాయవ్యవస్థపై దుమ్మెత్తి పోసేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేసిన దుందుడుకు ప్రయత్నం బెడిసికొట్టింది. ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి పాఠ్యపుస్తకంలో న్యాయవ్యవస్థలో ఱణ. ఈ వివాదాస్పద అంశంపై సుప్రీంకోర్టు సుమోటోగా కేసు చేపట్టి కేంద్రానికి తలంటు పోసింది. నిన్న గురువారం విచారణ సందర్భంగా ధర్మాసనం దీని వెనుక 'లోతైన కుట్ర' ఉందని తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. చిరు ప్రాయంలోని విద్యార్థుల మెదళ్లలోకి ఇలాంటి అపోహలతో కూడిన తప్పుడు అభిప్రాయాలను ఎక్కించడం శుద్ధ తప్పని సర్వోన్నత న్యాయస్థానం కేంద్రాన్ని ఉతికి ఆరేయడం గమనార్హం. కోర్టు కోపాగ్నిని చల్లార్చేందుకు ప్రభుత్వం నష్టనివారణ చర్యలు చేపట్టింది. సొలిసిటర్ జనరల్ ద్వారా బేషరతు క్షమాపణలు చెప్పించింది. పుస్తకాల పంపిణీ ఆపేస్తామని హామీ ఇచ్చింది. అయినా కోర్టు శాంతించలేదు. ఆ పాఠమున్న పుస్తకాన్ని నిషేధించింది. ఏ రూపంలోనూ దానిని పంపిణీ చేయరాదని ఆదేశించింది. రెండు వారాల్లోగా ఈ ఆదేశాల అమలుపై నివేదిక సమర్పించాలని గడువు కూడా విధించింది. ఈ వ్యవహారాన్ని దేశం ముందుకు తేవడంలో మీడియా నిర్వహించిన పాత్రను ప్రధాన న్యాయమూర్తి ప్రత్యేకంగా ప్రశంసించడం విశేషం. ఇదేదో కింది స్థాయి వ్యక్తులు యథాలాపంగా చేసిన మామూలు పొరపాటు కానేకాదు. ఇదంతా పైనున్న 'పెద్దల' ఆశీస్సులతో, వారి కనుసన్నల్లోనే జరిగిందనేది నూటికి నూరుపాళ్లు వాస్తవం. ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్య పుస్తకాలను కేంద్ర పాలకులు ఇష్టారాజ్యంగా మారుస్తుండటం మొదటినుంచీ జరుగుతున్నది. పాఠ్యపుస్తకాల్లోని చరిత్రను తనకు నచ్చిన చట్రంలో ఇరికించేందుకు బీజేపీ చేస్తున్న ప్రయత్నాలు గతంలో తీవ్ర విమర్శల పాలయ్యాయి. ఇప్పుడు న్యాయవ్యవస్థపై అవే పాఠ్యపుస్తకాలను ఉపయోగించుకోవడం విస్మయం కలిగిస్తున్నది. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ వ్యవస్థలను ఒకటొకటిగా అదుపులోకి తెచ్చుకునేందుకు తదేక దీక్షగా ప్రయత్నిస్తూనే ఉంది. కేంద్ర దర్యాప్తు సంస్థలను తన రాజకీయ అవసరాలకు వాడుకోవడంలో ఆరితేరింది. ఎన్నికల సంఘాన్ని తన జేబుసంస్థగా మార్చుకొని ఆడిస్తున్నది. ఈ తరహా సొంత ఎజెండాలో భాగంగానే న్యాయవ్యవస్థపై నిరంతరం దాడి చేస్తున్నది. కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వంటి బీజేపీ కీలక నేతలు అప్పుడప్పుడు న్యాయవ్యవస్థపై కంటగింపు వ్యాఖ్యలు చేయడం చూస్తున్నాం. న్యాయ వ్యవస్థ స్వాతంత్ర్యాన్ని కాపాడుతూ వస్తున్న కొలీజియం వ్యవస్థను లక్ష్యంగా చేసుకొని కేంద్రం గతంలో స్కెచ్ వేసింది. న్యాయ నియామకాలను గుప్పిట్లో పెట్టుకునేందుకు 'కేంద్ర న్యాయ నియామకాల కమిషన్' (ఎన్‌జాక్) చట్టాన్ని తెచ్చింది. దానిని సర్వోన్నత న్యాయస్థానం రద్దుచేసి, రాజకీయ జోక్యాన్ని ఆమడదూరానికి తరమడంతో బీజేపీ దూకుడుకు కళ్లెం పడింది. ఆ అమీతుమీ తర్వాత కూడా బీజేపీ నేతలు వంకర మాటలు మానలేదు. సుప్రీంకోర్టు తన విశేష అధికారాలను 'ఆటంబాంబుల్లా' వినియోగించుకుంటున్నదని వ్యాఖ్యానించడం న్యాయవ్యవస్థ పట్ల వారి అయిష్టతను తేటపరుస్తున్నది. ఆధునిక ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే గీటురాయి. ఆ రాజ్యాంగం అమలు బాధ్యత కార్యనిర్వాహక వర్గానిది, అంటే ప్రభుత్వానిది. అది సరిగా అమలవుతున్నదో లేదో ముల్లుగర్రతో పొడిచి గుర్తు చేయడం న్యాయవ్యవస్థ గురుతర బాధ్యత. ఈ బాధ్యత విషయంలో అమెరికా సుప్రీంకోర్టు తన సత్తా చాటడం ఇటీవలే మనం చూశాం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎడాపెడా విధిస్తున్న సుంకాలు చెల్లవని తీర్పు చెప్పి రాజ్యాంగబద్ధ పాలనకు అండగా నిలిచింది. అత్యంత శక్తిమంతుడనే ఒక అగ్రరాజ్యం సర్వాధినేతను న్యాయవ్యవస్థ ఎలా దారికి తెచ్చిందనేందుకు ఇదొక ప్రబలమైన ఉదాహరణ. పాలకులు న్యాయవ్యవస్థను అడ్డంకిగా చూడటం ప్రపంచ చరిత్రలో కొత్తకాదు. వారి నిరంకుశ, ప్రజావ్యతిరేక విధానాలకు న్యాయవ్యవస్థ ముకుతాడు వేస్తుంది మరి. అందువల్ల బలమైన, స్వతంత్ర ప్రతిపత్తితో కూడిన న్యాయవ్యవస్థ భారత ప్రజాస్వామ్యానికి తప్పనిసరి అని చెప్పక తప్పదు.

# వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట - రాయలసీమలో రూ.లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్

**మొదటి పేజీ తరువాయి**

ఆవేదన వ్యక్తం చేశారు. పంచసూత్రాల ద్వారా వ్యవసాయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తున్నామని, కృత్రిమ మేధ వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని తెలిపారు. రైతు ఆత్మహత్యలు జరక్కుండా చర్యలు చేపట్టామని చంద్రబాబు ప్రకటించారు. వ్యవసాయంలో సాంకేతికత ఉపయోగించి రైతులను లాభాలబాట పట్టించడం, రాయలసీమలో లక్ష కోట్ల రూపాయలతో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేయడం లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడానికి నీటి భద్రత కల్పించడంతో పాటు డిమాండ్ ఆధారంగా పంటలు వేయడం, ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్, ప్రభుత్వ మద్దతు అనే పంచసూత్రాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్సీపీ హయాంలో రైతు భరోసా రూ.7500 మాత్రమే ఇచ్చారని, కూటమి ప్రభుత్వం దాన్ని రూ.14 వేలకు పెంచిందని చెప్పారు. రైతుల ఆత్మహత్యలు తగ్గుముఖం పట్టేలా చర్యలు తీసుకున్నట్లు చంద్రబాబు చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రాష్ట్రానికి 14 వేల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం విస్తరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. జాతీయ జీడీపీలో 10



శాతం వాటా మన రాష్ట్రానిదే : "వైఎస్సార్సీపీ హయాంలో సాగురంగంలో తీవ్రంగా నష్టపోయాం. వ్యవసాయంలో జాతీయ జీడీపీలో 10 శాతం వాటా మన రాష్ట్రానిదే. పంచ సూత్రాలు, అగ్రిటెక్ ద్వారా వ్యవసాయాభివృద్ధికి చర్యలు. డిమాండ్ ఉన్న పంటలు పండించేలా రైతులకు అవగాహన కల్పిస్తాం. ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహిస్తే పంటలకు మంచి ధర వస్తుంది. ఉచిత విద్యుత్‌కు ఏటా రూ.13,722 కోట్లు ఖర్చు చేస్తున్నాం. భూసారం పెంచేందుకు సూక్ష్మ పోషకాలను రైతులకు పంపిణీ చేస్తున్నాం. రైతు భరోసా పేరుతో వైఎస్సార్సీపీ ప్రభుత్వం మిగతా ప్రోత్సాహకాలు ఆపేసింది. ధాన్యం రైతులకు రూ.10 వేల కోట్లకు పైగా ఇచ్చాం. మేం వచ్చాక రూ.1,670 కోట్ల ధాన్యం బకాయిలు చెల్లించాం. ఎక్కడా రైతుల ఆత్మహత్యలు జరగకుండా చర్యలు చేపట్టాం. రైతుల ఆత్మహత్యకు కారణాలు తెలుసుకుని సమస్య పరిష్కరిస్తున్నాం. వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తున్నాం. సాగురంగంలో ఏఐ, ఆధునిక పరిజ్ఞానం వినియోగిస్తున్నాం. 8 వేలకు పైగా గ్రామాల్లో 15 లక్షల మంది ప్రకృతి సేద్యం చేస్తున్నారు. ప్రకృతి సేద్యం వైపు 40 లక్షల మందిని మళ్లించాలనేది మా లక్ష్యం. భూగర్భ జలాలు పెంచి నీటి నిర్వహణ సమర్థంగా చేపట్టాలి. రైతులు కూడా ప్రభుత్వ విధానాలు అర్థం చేసుకోవాలి. కౌలురైతులు ఎక్కువ విస్తీర్ణంలో పంట వేసి నష్టపోతున్నారు" అని సీఎం చంద్రబాబు తెలిపారు. "వ్యవసాయ రంగంలో యాంత్రీకరణను ప్రోత్సహిస్తున్నాం. రైతులకు ఆధునిక పరికరాలను పరిచయం ప్రోత్సహిస్తున్నాం. ఫుడ్ ప్రాసెసింగ్‌పై అధిక దృష్టి పెట్టాం. ప్రకృతి సేద్యాన్ని 50 లక్షల ఎకరాలకు విస్తరిస్తాం. రాయలసీమలో 20 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ సాగు అవుతోంది. దేశంలోనే అత్యధిక పండ్లు పండే ప్రాంతంగా రాయలసీమ ఉంది. రాయలసీమలో హార్టికల్చర్‌ను 40 లక్షల ఎకరాలకు పెంచుతాం. రాయలసీమ హార్టికల్చర్‌కు రూ.లక్ష కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. ఏలూరు దగ్గర అతిపెద్ద కోకో సిటీ వస్తుంది. ఏజెన్సీలో కాఫీ పంట విస్తీర్ణం పెరుగుతోంది. ఆక్వా ఉత్పత్తిలో దేశంలోనే తొలి స్థానంలో ఉన్నాం. అతిపెద్ద ఆక్వా కల్చర్ హబ్‌గా మన రాష్ట్రం తయారవుతుంది.

# రాష్ట్రానికి మరో కీలక కంపెనీ - తొలిదశలో 77 మిలియన్ డాలర్ల పెట్టుబడి

**మొదటి పేజీ తరువాయి**

ఇందులో కొన్ని కార్యరూపం దాల్చాయి. మరికొన్నింటికి అడుగులు పడుతున్నాయి. ఇందులో భాగంగానే ఈ రోజు జపాన్ -అమెరికా సంయుక్త సంస్థ ప్రొటీరియల్ రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించాయి. రాష్ట్రంలో మరో కీలక కంపెనీ పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైంది. తిరుపతి శ్రీసిటీలో ఎలక్ట్రికల్ స్టీల్ కర్మాగారం ఏర్పాటు చేయనున్నట్లు అమెరికా-జపాన్ సంయుక్త సంస్థ ప్రొటీరియల్ ప్రకటించింది. మెట్ గ్లాస్ ఇండియా పేరుతో కంపెనీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రొటీరియల్ సంస్థ ప్రతినిధులు దిల్లీలో వెల్లడించారు. ఈ సంస్థ అల్లాయ్ రిబ్బన్‌ను ఉత్పత్తి చేయనుంది. రాష్ట్రానికి రానున్న మరో కీలక కంపెనీ - శ్రీసిటీలో ఎలక్ట్రికల్ స్టీల్ కర్మాగారం ఏర్పాటు తొలిదశలో సుమారు 77 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. 200 మందికి నేరుగా ఉద్యోగాలు కల్పించనుంది. ఈ ఏడాది 2026 అక్టోబర్ నుంచి కంపెనీ కార్యకలాపాలు ప్రారంభించనున్నట్లు సంస్థ ఛైర్మన్ శాన్ స్టాక్ తెలిపారు. అధునాతన జపాన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ ప్లాంట్ లో ఉపయోగించనున్నట్లు చెప్పారు. తొలిదశలో ఏడాదికి 30 వేల టన్నుల సామర్థ్యంతో ప్లాంట్ పని చేస్తుందని వివరించారు. ప్లాంట్‌లో పని చేసేందుకు స్థానిక యువతకు ఎక్కువ అవకాశం ఇస్తామని, ఇందుకు పలువురిని ఎంపిక చేసి వారికి జపాన్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. "శ్రీసిటీలో స్టీల్ కర్మాగారం ఏర్పాటు చేయనున్నాం. మెట్ గ్లాస్ ఇండియా పేరుతో ఏర్పాటు చేస్తాం. అధునాతన జపాన్ టెక్నాలజీని వాడనున్నాం. అల్లాయ్ రిబ్బన్ ను ఉత్పత్తి చేయాలని భావిస్తున్నాం. తొలిదశలో ప్లాంట్ ఏటా 30 వేల టన్నులు ఉత్పత్తి చేయనుంది. అక్టోబర్ నుంచి కార్యకలాపాలు ప్రారంభిస్తాం." - శాన్ స్టాక్, ప్రొటీరియల్ సంస్థ ఛైర్మన్ దాదాపు 200 వందల మందికి తొలి దశలోనే ఉద్యోగాలు కల్పించడంతో పాటుగా వారికి పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చిన అనంతరం ఉద్యోగాలు కల్పించనున్నారు. తొలిదశలో 77 మిలియన్ డాలర్ల పెట్టుబడికి ఆంధ్రప్రదేశ్ మరోసారి వేదిక కానుంది. మరోవైపు గత ఏడాది తిరుపతి జిల్లా శ్రీ సిటీలో డైకిన్ మూడో ప్లాంట్ నిర్మాణంతో ఏడాదికి 50 లక్షల ఏసీలను ఉత్పత్తి చేయనున్నామని డైకిన్ సంస్థ దక్షిణ ప్రాంత వైస్ ప్రెసిడెంట్ నిమ్మగడ్డ కుటుంబరావు తెలిపారు. ఏపీలో ఇప్పటికే 2 ప్లాంట్లను ఏర్పాటు చేశారని, మూడోది ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో డైకిన్ సంస్థ ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. మూడో ప్లాంట్ నిర్మాణంలో భాగంగా రూ.2,500 వేల కోట్లు పెట్టుబడులు పెడుతున్నామని అన్నారు.రాష్ట్రంలో యువతకు 5 వేల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. మూడు ప్లాంట్లతో కలిపి ఏటా 50 లక్షల ఏసీలను



ఉత్పత్తి చేస్తామన్నారు. వీటిల్లో 15 నుంచి 20 లక్షల ఏసీలను విదేశాలకు ఎగుమతి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ విద్యార్థులకు శిక్షణనిచ్చి, ఉద్యోగాల్లోకి తీసుకుంటామని చెప్పారు. కొత్తగా శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. తడ చుట్టుపక్కల ఉన్న మహిళలకు తర్ఫీదు ఇచ్చి, ఉద్యోగాల్లోకి తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లపై ఉన్న నమ్మకం, కంపెనీలకు అందిస్తున్న ప్రోత్సాహకాలతో ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నామని నిమ్మగడ్డ కుటుంబరావు వెల్లడించారు.

# దేశాభివృద్ధికి పరిశ్రమలు, పెట్టుబడులు ముందుకు రావాలి

**మొదటి పేజీ తరువాయి**



సాకారం అవుతాయని వివరించారు. గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసిందని ప్రధాని తెలిపారు. 11 ఏళ్ల క్రితం కేవలం రూ. 2 లక్షల కోట్లుగా ఉన్న మూలధన పెట్టుబడులు, 2026-27 బడ్జెట్‌లో రూ. 12 లక్షల కోట్లకుపైగా పెరిగాయని వివరించారు. ఈ భారీ కేటాయింపులు ప్రైవేట్ రంగానికి ఒక సంకేతమని పేర్కొన్నారు. మరోవైపు, బడ్జెట్‌లోని విషయాలపై మరింత చర్చ జరిపేకంటే దాని తక్షణ అమలుపై దృష్టి పెట్టాలని ప్రధాని మోదీ వాటాదారులను కోరారు. "బడ్జెట్ గురించి చర్చించడం దీని ఉద్దేశం కాదు. వీలైనంత త్వరగా బడ్జెట్‌ను అమలు చేయడం, అది సులభమైన మార్గంలో చేయడం దీని ఉద్దేశం. వాటాదారులందరూ దీని నుంచి ప్రయోజనం పొందాలి. బడ్జెట్‌ను కేవలం స్వల్పకాలిక వ్యాపార పత్రంగా చూడకూడదు. అది ఒక విధానపరమైన మార్గదర్శి. బడ్జెట్ ప్రభావాన్ని పటిష్టమైన, వాస్తవిక పారామితులపై అంచనా వేయాలి. ఇలాంటి విధానాలు మౌలిక సదుపాయాలను విస్తరించాలి. రుణ లభ్యతను మరింత సరళతరం చేయాలి. సులభతర వాణిజ్యాన్ని పెంచాలి. పాలనలో పారదర్శకత పెరగాలి. ప్రజల జీవనం మరింత సులభతరం కావాలి. బడ్జెట్‌లో ఇందుకు సంబంధించిన నిర్ణయాలు మాత్రమే ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. అత్యంత గొప్ప విషయం ఏమిటంటే ఏ బడ్జెట్‌ను కూడా వేరు చేసి చూడడానికి వీల్లేదు. దేశ నిర్మాణం అనేది నిరంతర ప్రక్రియ. ప్రతీ బడ్జెట్ ఒక పెద్ద లక్ష్యాన్ని చేరుకునేందుకు ఒక అడుగు అవుతుంది. మన ముందు ఉన్న ఆ పెద్ద లక్ష్యం ఏమిటంటే 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతావని. ప్రతీ సంస్కరణ, ప్రతీ మార్పు ఈ సుదీర్ఘ ప్రస్థానాన్ని దృష్టిలో పెట్టుకొని మాత్రమే చేయాలి."

**- నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

అదేవిధంగా, ఆర్థిక రంగం గురించి కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చర్చించారు. దీర్ఘకాలిక ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడానికి బాండ్ మార్కెట్లను మెరుగుపరిచేందుకు మరిన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. విదేశీ పెట్టుబడి చట్రాన్ని మరింత అనుకూలంగా మార్చడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. "విదేశీ పెట్టుబడి చట్రాన్ని సులభతరం చేస్తున్నాం. పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చడానికి మేం ప్రయత్నిస్తున్నాం. దీర్ఘకాలిక ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడానికి బాండ్ మార్కెట్లను మరింత చురుగ్గా చేయడానికి కూడా చర్యలు తీసుకుంటున్నాం. బాండ్లను కొనుగోలు చేయడం, అమ్మడం వంటి ప్రక్రియను సులభతరం చేస్తున్నాం. దీర్ఘకాలిక వృద్ధికి దోహదపడే బాండ్ మార్కెట్ సంస్కరణలను మనం చూడాలి. స్థిరమైన విదేశీ మూలధనాన్ని ఆకర్షించడానికి మనం సరికొత్త సాధనాలను తీసుకురావాలి. ప్రభుత్వం, పరిశ్రమ, ఆర్థిక సంస్థలు, విద్యాసంస్థల మధ్య ఉమ్మడి వెంచర్‌గా స్పష్టమైన సంస్కరణ భాగస్వామ్య చార్టర్ ను అభివృద్ధి చేయాలి"

**నరేంద్ర మోదీ, భారత ప్రధాని**

అదేవిధంగా పరిశ్రమలు నూతన ఉత్సాహంతో ముందుకు రావాలని ప్రధాని మోదీ కోరారు. 2026-27 బడ్జెట్‌లో ప్రకటించిన అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ప్రభుత్వం, పరిశ్రమలు, ఆర్థిక సంస్థలు, విద్యా సంస్థల మధ్య సమన్వయం కోసం 'రిఫార్మ్ పార్టనర్‌షిప్ చార్టర్' రూపొందించాలని ప్రధాని ప్రతిపాదించారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవడంలో ఈ పత్రం కీలకపాత్ర పోషిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# దిల్లీలో ఇప్పుడు ఎన్నికలు పెడితే- బీజేపీకి 10 సీట్లు దాటితే రాజకీయాలు వదిలేస్తా'

**మొదటి పేజీ తరువాయి**

తనతో పాటు ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోదియా, మరికొంతమందికి కోర్టు ఊరట ఇచ్చిందని తెలిపారు. ఈ కేసులో ఎలాంటి ఆధారాలు లేవని న్యాయస్థానం స్పష్టం చేసిందన్నారు. "ఇది పూర్తిగా ఫేక్ కేసు. మా నిజాయతీపై మచ్చ వేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేసింది" అంటూ కేజ్రీవాల్ మండిపడ్డారు.

### రాజకీయాల నుంచి తప్పుకుంటా!

తాను జీవితంలో సంపాదించుకున్నది ఒక్క నిజాయతీ, మంచి పేరు మాత్రమేనని, అదే లక్ష్యంగా చేసుకుని మోదీ, అమిత్ షా దాడి చేశారని ఆరోపించారు. "సీబీఐ, ఈడీ వంటి కేంద్ర సంస్థలను ఆయుధాలుగా ఉపయోగించి మమ్మల్ని జైలుకు పంపించారు. నా కుటుంబసభ్యులు కూడా చాలా ఇబ్బందులు పడ్డారు" అంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా ఆయన నేరుగా ప్రధానికి సవాల్ విసిరారు. "దిల్లీలో మీకు అంత ప్రజాదరణ ఉంటే వెంటనే ఎన్నికలు పెట్టండి. బీజేపీకి 10 సీట్లు కూడా రావు. అంతకంటే ఎక్కువ వస్తే నేను రాజకీయాల నుంచి తప్పుకుంటాను" అని స్పష్టం చేశారు.

### కక్షసాధింపు రాజకీయాలు చేస్తున్న బీజేపీ

కేజ్రీవాల్ మాట్లాడుతూ, తమ ప్రభుత్వం దిల్లీ ప్రజల కోసం పాఠశాలలు, ఆస్పత్రులు, రోడ్లు నిర్మించిందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చామని, ఆరోగ్య రంగంలో మోహల్లా క్లినిక్స్ వంటి సేవలు అందించామని గుర్తుచేశారు. "మేం అభివృద్ధి రాజకీయాలు చేశాం. కానీ బీజేపీ మాత్రం కేసులు, కక్షసాధింపు రాజకీయాలు చేస్తోంది" అని విమర్శించారు. దిల్లీలో కాలుష్యం, యమునా నది కాలుష్యం, దెబ్బతిన్న రోడ్ల వంటి సమస్యలపై కూడా ఆయన కేంద్రాన్ని నిలదీశారు. "మూడుకోట్ల మంది ప్రజలు కాలుష్యంతో ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యలను పరిష్కరించాల్సింది పోయి మమ్మల్ని వేధిస్తున్నారు" అని అన్నారు. ఇక కేంద్ర దర్యాప్తు సంస్థల పనితీరుపై కూడా కేజ్రీవాల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సీబీఐ విచారణలో లోపాలున్నాయని కోర్టే వ్యాఖ్యానించిందని చెప్పారు. ఇదే విషయంపై సీబీఐ పనితీరును ప్రశ్నించారు. అదేవిధంగా ఈడీ కేసుల్లోనూ ఊరట కోసం కోర్టును ఆశ్రయించనున్నట్లు తెలిపారు.

### ఎప్పటికైనా సత్యమే గెలుస్తుంది: కేజ్రీవాల్

"దేశ ప్రజలకు మోదీ, అమిత్ షా క్షమాపణలు చెప్పాలి. ప్రజలు అధికారాన్ని అభివృద్ధి కోసం ఇచ్చారు గానీ, ప్రతీకార రాజకీయాల కోసం కాదు" అని వ్యాఖ్యానించారు. తమ పార్టీ ఎప్పుడూ ప్రజల మేలు కోసం పనిచేస్తుందని, మాకంటే బాగా పనిచేయాలని బీజేపీని కోరుతున్నామని చెప్పారు. "ఎప్పటికైనా సత్యమే గెలుస్తుంది. ప్రజలు మా నిజాయతీని గుర్తిస్తారు. మేం దిల్లీ అభివృద్ధికే కట్టుబడి ఉంటాం" అని కేజ్రీవాల్ స్పష్టం చేశారు.

### కేసు ఏమిటంటే?

దిల్లీ ప్రభుత్వం 2021 నవంబర్ 17న మద్యం పాలసీని తీసుకొచ్చింది. 2022 సెప్టెంబరు చివరికి దానిని వెనక్కి తీసుకుంది. ఈ మధ్యలో మద్యం విధానంలో పలు అవకతవకలు జరిగాయని, ఆప్ నేతలు మనీలాండరింగ్‌కు పాల్పడ్డారంటూ ఆరోపణలు వచ్చాయి. ఎక్సైజ్ పాలసీని సవరించేటప్పుడు వీరు అక్రమాలకు పాల్పడ్డారని సీబీఐ, ఈడీలు ఆరోపించాయి. లైసెన్స్‌దారులకు అవసరమైన సాయం చేసి, ప్రతిఫలంగా కొంత మొత్తాన్ని పొందినట్లు దర్యాప్తు సంస్థలు చెప్పాయి. ఈ కుంభకోణంలో భాగంగా దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, ఇతర ఆప్ నేతలు, మాజీ తెలంగాణ ఎంపీ కవితను అధికారులు అరెస్టు చేశారు. అనంతరం వారు బెయిల్‌పై విడుదలయ్యారు.

# ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు క్లీన్‌చిట్...

పోయిందని కోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. అప్రూవర్‌ను ఉపయోగించి దర్యాప్తు కొనసాగించడం, ఆ వాంగ్మూలం ఆధారంగా ఇతరులను నిందితులుగా చూపించడం రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధమని కోర్టు తేల్చి చెప్పింది.న్యాయమూర్తి పేర్కొన్నట్లుగా, నిందితుడికి క్షమాభిక్ష ఇచ్చి అతన్ని అప్రూవర్‌గా మార్చి, అతని వాంగ్మూలం ఆధారంగా ఇతరులపై కేసులు పెట్టడం సరైన పద్ధతి కాదని, ఇది న్యాయ వ్యవస్థ ప్రామాణికతను దెబ్బతీసే చర్యగా భావించాల్సినదని కోర్టు పేర్కొంది. ఇలాంటి వ్యవహారం కొనసాగితే రాజ్యాంగ విలువలు క్షీణిస్తాయని న్యాయమూర్తి తీవ్రంగా హెచ్చరించారు. అలాగే ఈ కేసు నమోదు ప్రక్రియపై కూడా కోర్టు విమర్శలు గుప్పించింది. 2022 జూలై 20న ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సీబీఐ కేసు నమోదు చేసింది. అయితే ఆ ఫిర్యాదులో పేర్కొన్న అంశాలకు అనుగుణంగా దర్యాప్తు జరగలేదని, సాక్ష్యాధారాలు సేకరణలో లోపాలు ఉన్నాయని కోర్టు అభిప్రాయపడింది. కోర్టు తన తీర్పులో సీబీఐ అధికారుల పనితీరుపై కూడా ప్రశ్నలు లేవనెత్తింది. సరైన ఆధారాలు లేకుండా కేసు నమోదు చేసి, విచారణ కొనసాగించడం అనుచితమని పేర్కొంటూ సంబంధిత అధికారులపై శాఖాపరమైన విచారణ చేపట్టాల్సిందిగా సూచించింది.తీర్పు వెలువడిన వెంటనే మాజీ ఎమ్మెల్సీ కవిత తన స్పందనను వ్యక్తం చేశారు. తన ఎక్స్ ఖాతాలో "సత్యమేవ జయతే" అంటూ ఒకే వాక్యంతో స్పందిస్తూ న్యాయం గెలిచిందని భావోద్వేగంగా తెలియజేశారు. గతంలో తనపై వచ్చిన ఆరోపణలను రాజకీయ ప్రేరేపితమైనవిగా పేర్కొంటూ వచ్చిన కవితకు ఈ తీర్పు పెద్ద ఊరటనిచ్చింది. ఈ కేసు వెలుగులోకి వచ్చినప్పటి నుంచి దేశ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ రూపకల్పనలో అవినీతి జరిగిందని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సీబీఐతో పాటు ఇతర కేంద్ర దర్యాప్తు సంస్థలు విచారణలు చేపట్టాయి. పలువురు రాజకీయ నేతలు, వ్యాపారవేత్తలు ఈ కేసులో నిందితులుగా చేర్చబడ్డారు.అయితే కోర్టు తాజా తీర్పుతో ఆ ఆరోపణలకు చట్టపరమైన బలం లేదని స్పష్టం అయింది. సరైన సాక్ష్యాలు లేకుండా ఎవరిపైనా నేరారోపణలు చేయరాదనే న్యాయసూత్రాన్ని ఈ తీర్పు మరోసారి గుర్తు చేసింది.రాజకీయ వర్గాల్లో ఈ తీర్పుపై విభిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బీఆర్ఎస్ నాయకులు



న్యాయం గెలిచిందని వ్యాఖ్యానిస్తుండగా, ప్రతిపక్షాలు దర్యాప్తు సంస్థల విధానంపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. అయినప్పటికీ కోర్టు ఇచ్చిన తీర్పు న్యాయపరంగా కీలకమైన మైలురాయిగా భావిస్తున్నారు. న్యాయ నిపుణులు ఈ తీర్పును విశ్లేషిస్తూ, న్యాయవ్యవస్థ స్వతంత్రతకు ఇది నిదర్శనమని పేర్కొంటున్నారు. దర్యాప్తు సంస్థలు సరైన విధానాలను పాటించకపోతే కోర్టులు ఎలా జోక్యం చేసుకుంటాయో ఈ కేసు ఉదాహరణగా నిలుస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో వచ్చిన ఈ తీర్పు దేశవ్యాప్తంగా రాజకీయ, న్యాయ వర్గాల్లో చర్చకు దారి తీస్తూనే ఉంది. మాజీ ఎమ్మెల్సీ కవితకు లభించిన ఈ క్లీన్‌చిట్ ఆమె రాజకీయ భవిష్యత్తుపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి





**విజేత పరకాల :** శుక్రవారం ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసి,లబ్ధిదారులకు స్వీట్ తినిపించి, శాలువాతో సన్మానించి,కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు.పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు.

## కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన: చిత్రా మిశ్రా



**విజేత, కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్ జిల్లా నూతన కలెక్టర్ గా చిత్రా మిశ్రా శుక్రవారం కలెక్టరేట్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చిత్రా మిశ్రాను కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, ఏవో సుధాకర్ , పలువురు జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు, పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పదవీ స్వీకరణ వేళ బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో సందడి

### కమిషనర్‌కు బీఆర్ఎస్ కౌన్సిలర్ల శాలువా సత్కారం



**విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణ మున్సిపల్ కార్యాలయంలో నూతన చైర్పర్సన్, వైస్ చైర్మన్ పదవీ బాధ్యతల స్వీకరణ సందర్భంగా ఉత్సాహభరిత వాతావరణంలో సత్కార కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ సంపత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. పదవీ స్వీకరణ అనంతరం పట్టణాభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజానుకూల నిర్ణయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు. అభివృద్ధి పనుల్లో సమన్వయంతో ముందుకు సాగితేనే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టగలమని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సంపత్ మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధి కోసం అందరి సహకారంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. మౌలిక సదుపాయాల మెరుగుదల, శుచిత్వం, నీటి సరఫరా, రహదారి పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు కమిషనర్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ సదస్సును విజయవంతం చేయండి



**విజేత ఖమ్మం :** మార్చి 1 వ తారీకున టి టి డి సి భవన్, ఎల్లందు క్రాస్ రోడ్, ఖమ్మం లో జరగనున్నటువంటి బిసి సదస్సుకు సంబంధించిన పోస్టర్ను ఈరోజు ఖమ్మం జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు చేతులమీదుగా 42% బీసీ రిజర్వేషన్ సదస్సు పోస్టర్ను ఆవిష్కరించటం జరిగింది, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 42% బీసీ రిజర్వేషన్ మీద జరుగుతున్నటువంటి కార్యక్రమానికి ప్రొఫెసర్ కోదండరాం హాజరవుతున్నందున బిసి వారందరూ అలాగే మేధావులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, కార్యక్రమంలో ఖమ్మం జిల్లా తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిపల్లి రవి మరియు అడ్వకేట్స్ నునావత్ రవీందర్, జొన్న బోయిన గోవిందరావు, మల్సూర్, సుధాకర్, పమ్మి రవి, ఖమ్మం గర్జన, వేల్పుల రామయ్య తదితరులు పాల్గొన్నారు.




## విద్యాభివృద్ధి చేసిన సేవలు చిరస్మరణీయం

### మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి




**విజేత,పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట్ మండలంలో విద్యాభివృద్ధికి మండల విద్యాధికారి డి వెంకటేశం చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్ద శంకరంపేటలో బాయ్ కాడికి పద్మయ్య ఫంక్షన్ హాల్ లో మండల విద్యాధికారి. పిఎం శ్రీ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి వెంకటేశం ఉద్యోగ విరమణ అభినందన సభ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి డి వెంకటేశం దంపతులను పూలమాలలు శాలువాలతో సన్మానించిన అనంతరం మాట్లాడుతూ 38 సంవత్సరాలుగా విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. ఉపాధ్యాయులతో పాటు ప్రతి ఒక్కరితో వెంకటేశం సౌమ్యంగా అందర్నీ కలుపుకొని పోయే వ్యక్తిగా ఉంటారన్నారు. అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి పోలీస్ సిబ్బందితోపాటు. ఆయా ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర జిల్లా మండల నాయకులు ఉద్యోగ విరమణ పొందిన వెంకటేశం పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. వివిధ పార్టీల నాయకులు. ఆయా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల సిబ్బంది . పలువురు ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర జిల్లా మండల నాయకులు. వివిధ పార్టీల మండల నాయకులు ఉపాధ్యాయ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ కేసుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు



ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**విజేత మెదక్ :** ఎస్సీ, ఎస్టీలపై తప్పుడు కేసులు నమోదు చేయడం అన్యాయం అని, అట్రాసిటీ కేసుల విచారణలో ఎలాంటి అలసత్వం వహిస్తే చేరియలు తాపవని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను హెచ్చరించారు. శనివారం మెదక్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులు, వేధింపులు జరిగితే వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అట్రాసిటీ కేసుల విచారణలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. నర్సాపూర్ మండలం పెద్ద చింతకుంట గిరిజనులపై జరిగిన దాడి కేసులో ఐవోలను మార్చాలని జిల్లా ఎస్పీకి ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి మార్చి 26 లోపు స్థలం కేటాయించి పనులు ప్రారంభించాలని ఆర్డీవోను ఆదేశించారు. హవేలి ఘనపూర్ తదితర గ్రామాల్లో ఉన్న భూమి సమస్యలను 45 రోజుల్లో పరిష్కరించాలని సంబంధిత అధికారులకు గడువు విధించారు. నరసాపూర్ మండలం మమతాబాద్ గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసి వసతులు, భోజన నాణ్యతపై సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ బాధితులకు నష్టపరిహారం అందించడంలో ఎలాంటి జాప్యం ఉండకూడదన్నారు. అట్రాసిటీ బాధితులకు ప్రాధాన్యతగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కేటాయించాలని సూచించారు. హత్య, అత్యాచారం, సామాజిక బహిష్కరణ వంటి కేసుల్లో బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని కోరారు. రాష్ట్రంలో సైబరాబాద్, మల్కాజ్గిరి, హైదరాబాద్ జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు ఇప్పటికే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. అలాగే వివిధ శాఖలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. మెదక్ పట్టణంలోని కార్పొరేషన్ నూతన దుకాణాల సముదాయ నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, గిరిజన అభివృద్ధి అధికారి నీలిమ, ట్రైన్ అధికారి సింధు, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్, దళిత సంఘాల నాయకులు, డివిఎంసి సభ్యులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధి అంటే మాటల్లో కాదు: మన కళ్లముందు కనిపిస్తున్న మార్పుల్లో ఉంది!

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు

**విజేత, హైదరాబాద్ ప్రతినిధి:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ ?గతంలో మన ప్రధానమంత్రి విదేశీ పర్యటనలపై ఎన్నో ట్రోల్స్ వచ్చేవి. కానీ, యుద్ధం వంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పుడు, ఆ పర్యటనల వల్ల ప్రపంచ దేశాలతో ఏర్పడిన సంబంధాలు మన దేశానికి ఎంతటి గౌరవాన్ని, రక్షణను తెచ్చిపెట్టాయో అర్థమైంది. క్షేత్రస్థాయిలో జరిగిన ఈ అద్భుతమైన మార్పులను మనం ఖచ్చితంగా అంగీకరించాలి.

**రైల్వే ట్రాక్‌ల రూపురేఖలు:**

ఒకప్పుడు రైలు ప్రయాణం అంటే ట్రాక్‌ల వద్ద కనిపించే దుర్వాసన గుర్తొచ్చేవి. కానీ నేడు 100% బయో టాయిలెట్ల వల్ల రైల్వే ట్రాక్‌లు శుభ్రంగా మారాయి. ఇప్పుడు రైల్వే స్టేషన్లలో ప్రశాంతంగా, స్వచ్ఛమైన గాలితో నిలబడగలుగుతున్నాం.

**అతివేగ రైళ్లు:**

వందే భారత్ రైళ్ల రాకతో ప్రయాణ సమయం గణనీయంగా తగ్గింది. 2027 నాటికి ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ రైలు కూడా అందుబాటులోకి వస్తుందని ఆశిద్దాం.

**వంటగదిలో విప్లవం:**

మన తల్లులు, సోదరీమణులు పొయ్యి పొగతో ఇబ్బంది పడిన రోజులు మనకు తెలుసు,ఉజ్వల యోజన ద్వారా ప్రతి ఇంటికి గ్యాస్ కనెక్షన్ చేరడం కేవలం గణాంకం మాత్రమే కాదు, అది కోట్ల మంది మహిళల ఆరోగ్యానికి భరోసా..

**నీరు మరియు వెలుగు:**

ఒకప్పుడు 70% ఇళ్లకు మాత్రమే విద్యుత్ ఉంటే,అది 99% కి చేరింది. అలాగే ఎక్కడో ఉన్న బావుల నుండి నీళ్లు మోసుకొచ్చే కష్టాలు పోయి, 'జల్ జీవన్ మిషన్' ద్వారా ప్రతి ఇంటి ముంగిటకే నల్లా నీరు రావడం సామాన్యులకు పెద్ద ఉపశమనం.

**డిజిటల్ శక్తి:**

బ్యాంకుకు వెళ్లాలంటే భయపడే వారు కూడా నేడు ఫోన్ ద్వారా డబ్బులు పంపిస్తున్నారు. ప్రపంచంలోనే అత్యధిక డిజిటల్ లావాదేవీలు భారత్‌లోనే జరుగుతున్నాయని విన్నప్పుడు భారతీయుడిగా గర్వంగా అనిపిస్తుంది.

**విద్య మరియు ఆరోగ్యం:**

ఏఐఐ ఎంఎస్ సంస్థల సంఖ్య 7 నుండి 22కి పెరగడం, మెడికల్ సీట్లు రెట్టింపు అవ్వడం మన పిల్లలకు గొప్ప అవకాశం. అలాగే 74గా ఉన్న విమానాశ్రయాల సంఖ్య 150 దాటడం సామాన్యుడి ప్రయాణాన్ని కూడా సులభతరం చేసింది..

**మేక్ ఇన్ ఇండియా:**

చిన్నప్పటి నుండి ప్రతి వస్తువు మీద 'మేక్ ఇన్ చైనా' అని చూసేవాళ్ళం. మన దేశంలోనే స్వదేశీ ఉత్పత్తులు పెరగడం వల్ల చైనా వస్తువుల వాడకం తగ్గింది, ఇది దేశాభివృద్ధికి ఎంతో తోడ్పడుతుంది.

**రక్షణ రంగం:**

భారతదేశం శాంతిని కోరుకునే దేశమే, కానీ శత్రువు దాడి చేస్తే దీటుగా జవాబివ్వడంలో వెనకాడదు. కేవలం ఆయుధాలను కొనే దేశం నుండి, నేడు స్వదేశీ ఆయుధాల ఉత్పత్తి మరియు ఎగుమతి చేసే స్థాయికి ఎదిగాం. దేశం ఇంత వేగంగా మారుతుంటే, మళ్ళీ ఆ పాత



రోజుల్లోకి వెళ్లాలని ఎవరూ కోరుకోరు. అభివృద్ధి అనేది కేవలం మాటల్లో కాకుండా, మనలో ప్రతి ఒక్కరి జీవితాల్లో మార్పు తెచ్చినప్పుడే దానికి పరిపూర్ణత లభిస్తుంది.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

## రోడ్ సేఫ్టీ అవగాహనలో భాగంగా ఉచిత కంటి పరీక్షా శిబిరం నిర్వహణ

### ట్రాఫిక్ ఏసిపి యం. సుమన్ కుమార్

**విజేత, సిద్దిపేట ప్రతినిధి :** రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ యస్. సాధన రష్మీ పెరుమాళ్ ఆదేశాల మేరకు, విపంచి ఆడిటోరియంలో ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని ట్రాఫిక్ ఏసిపి యం.సుమన్ కుమార్, ఆధ్వర్యంలో ట్రైనీ ఐ.పి.ఎస్ అయేషా ప్రారంభించారు. ట్రాఫిక్ పోలీసు విభాగము ప్రత్యేక చొరవతో పోలీసు శాఖ సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహించ బడింది. ముఖ్యంగా హెవీ వెహికిల్స్ అయిన బస్సు, లారీ, ఆటో మరియు ఇతర గూడ్స్ వాహన డ్రైవర్ల కోసం ఏర్పాటు చేయబడింది. సిద్దిపేట జిల్లాలో నేషనల్ మరియు స్టేట్ హైవేలు ఉండటంతో రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు తెలిపారు. శిబిరంలో పాల్గొన్న డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా అద్దాలు పంపిణీ చేశారు. అలాగే కంటి ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రైనీ ఐ.పి.ఎస్ అయేషా మాట్లాడుతూ. రోడ్డు భద్రతలో కంటి చూపు అత్యంత కీలకమని, ముఖ్యంగా హెవీ వాహన డ్రైవర్లు తమ కంటి ఆరోగ్యాన్ని నిరంతరం పరీక్షించుకోవాలని సూచించారు. డ్రైవర్లు ఆరోగ్యంగా ఉంటేనే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఇటువంటి శిబిరాలు భవిష్యత్తులో కూడా నిర్వహించేందుకు పోలీసు శాఖ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అలాగే యం.సుమన్ కుమార్



ఎ.సి.పి ట్రాఫిక్ మాట్లాడుతూ. డ్రైవర్లు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో పాటించాల్సిన రోడ్డు భద్రతా నియమాలు, జాగ్రత్తలు గురించి వివరించారు. రోడ్డుపై ప్రయాణించే ప్రజల ప్రాణాలు డ్రైవర్ల బాధ్యతలో ఉంటాయని, కాబట్టి ఏమరపాటు లేకుండా బాధ్యతాయుతంగా వాహనం నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట, దుబ్బాక మరియు గజ్వేల్ ప్రాంతాలకు చెందిన ఆర్టీసీ డ్రైవర్లు సహా దాదాపు 300 మంది డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ట్రాఫిక్ విభాగ సిబ్బంది, హాస్పిటల్ వైద్యులు మరియు పోలీసు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఎసిపి రవీందర్ రెడ్డి సిద్దిపేట వన్ టౌన్ సిఐ వాసుదేవరావు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ రాజు మరియు



ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు సైన్స్ పరిశోధనల లపై మక్కువ పెంచుకోవాలి




### డాక్టర్ లకిరాజు హరిత

**విజేత ఖమ్మం :** స్థానిక ఎస్సార్ అండ్ బి జి ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ విశ్వవిద్యాలయం నిజామాబాద్ భౌతిక శాస్త్ర విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ అయిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్కరాజు హరిత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వారు "విత్ ఆర్ విథౌట్ సైన్స్"అనే అంశంపై విస్తృత ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమం నకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మహమ్మద్ జకీరుల్లా మాట్లాడుతూ సైన్స్ మానవగతిని మార్చిందని, కృత్రిమ మేధా మరియు క్వాంటం కంప్యూటర్ వంటి రంగాలలో విద్యార్థులు పురోగతి సాధించాలని పిలుపునిచ్చారు. భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి అనిత మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో జాతీయ సైన్స్ దినోత్సవం (నేషనల్ సైన్స్ డే ) ప్రాముఖ్యత ఎంతో ఉంది. ఫిబ్రవరి 28న సర్ సి.వి. రామన్ గారు 'రామన్ ఎఫెక్ట్'ను కనుగొన్న సందర్భాన్ని పురస్కరించుకుని మనం ఈ రోజును జరుపుకుంటాము. నేటి టెక్నాలజీ యుగంలో సైన్స్ ప్రాముఖ్యతను ఈ క్రింది అంశాల ద్వారా అర్థం చేసుకోవచ్చు:

1. మూఢనమ్మకాల నిర్మూలన

సైన్స్ కేవలం ప్రయోగాలు మాత్రమే కాదు, అది ఒక ఆలోచనా విధానం. సమాజంలో పేరుకుపోయినమూఢనమ్మకాలను తొలగించి, ప్రతి అంశాన్ని తార్కిక కోణంలో (లాజికల్ థింకింగ్ ) చూడటానికి సైన్స్ మనకు సహాయపడుతుంది.

2. ఆరోగ్య రంగంలో విప్లవం

నేడు మనం ఎదుర్కొంటున్న కొత్త రకాల వ్యాధులకు (ఉదాహరణకు కోవిడ్ వంటివి) వ్యాక్సిన్లు మరియు చికిత్సలను కనుగొనడంలో సైన్స్ కీలక పాత్ర పోషిస్తోంది. జెనెటిక్ ఇంజనీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో వైద్య రంగం ఎంతో అభివృద్ధి చెందుతోంది.

3. పర్యావరణ పరిరక్షణ




గ్లోబల్ వార్మింగ్ మరియు కాలుష్యం వంటి సమస్యలకు పరిష్కారాలను సైన్స్ చూపుతోంది. సౌర శక్తి, పవన శక్తి వంటి పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం పెరగడానికి సైన్స్ పరిశోధనలే కారణం.

4. విద్యార్థుల్లో జిజ్ఞాస పెంపొందించడం

రేపటి తరానికి సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడం ఈ రోజు ముఖ్య ఉద్దేశ్యం. కళాశాలలో సైన్స్ ఎగ్జిబిషన్లు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతనువెలికితీయవచ్చు.ఈ ఏడాది ప్రాముఖ్యత (2026 కాంటెస్ట్ )నేటి కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ ) మరియు స్పేస్ టెక్నాలజీ వంటి రంగాలు మన జీవితాలను శాసిస్తున్నాయి. మన దేశం ఇస్రో (ఇస్రో ) ద్వారా అంతరిక్ష రంగంలో సాధిస్తున్న విజయాలు సైన్స్ పట్ల మన బాధ్యతను మరింత గుర్తుచేస్తున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన ఎనిమిది రకాల పోటీలలో విద్యార్థులు భాగ్యస్వామ్యం ప్రశంసిస్తూ విజేతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం కన్వీనర్ సూరంపల్లి రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులను సైన్స్ పట్ల ఆకర్షించడంలో మరియు వారి నైపుణ్యాలను వెలికి తీయడంలో ఈ కార్యక్రమం విజయవంతమైందని తెలియజేశారు. తదుపరి విజేతలందరికీ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్, ఏ ఎల్ ఎన్ శాస్త్రి , భౌతిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ బి శ్రీనివాస్, డాక్టర్ కె కిరణ్ కుమార్ , శ్రీ బి రాజశేఖర్ , శ్రీ పి ధర్మయ్య, శ్రీమతి అనురాధ లతోపాటు వివిధ అధిపతులు, అందరూ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కోటగుళ్లలో భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ పూజలు



**విజేత,గణపురం :** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో శుక్రవారం పర్వదినం సందర్భంగా భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ గణపేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోట గుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# సంస్కారం విలువ చెప్పండి తాత: వడ్డేపల్లి ఇషాన్ రాణా

**విజేత, సిద్దిపేట ప్రతినిధి:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మనుమడు వడ్డేపల్లి ఇషాన్ రాణా తాత ను అడుగుతూ తాత తాత ఒక అనుమానం అడగనా, అడుగురా చంటీ అడిగితేనే కదా అనుమానం తీరేది. ఏం లేదు తాత రోజూ నువ్వు కుళాయి నీళ్లతో స్నానం చేస్తున్నావ్ కదా, మరి స్నానం చేస్తున్నప్పుడు నువ్వు ఓం గంగైచ యమునై చైవ-కృష్ణా గోదావరీ సరస్వతి నర్మదా సింధు కావేరీ-జలేస్మిన్ సన్నిధిం కురు. అని ఎందుకు చదువుతావు నువ్వేమి గంగ నీటి తోనో గోదావరి నీటి తోనో స్నానం చెయ్యడం లేదు కదా? మంచి ప్రశ్న వేశావు ఇషాన్ రాణా. సరే జవాబు విను నాన. మన పూర్వీకులు ఏ పని చేసినా ఒక ఆశావహ దృక్పథం అంటే పాజిటివ్ ఆలోచనతో చేస్తే ఆ పని ఫలితం కూడా పాజిటివ్ గా వుండే అవకాశం మెరుగు పడుతుంది అని తెలుసుకొని మన రోజూ వారీ జీవన విధానంలో కూడా అలా పాజిటివ్ గా ఆలోచించే విధంగా కార్యక్రమాలులో లేదా అలవాట్లులో చేప్పించారు.

**మీ నానఅమ్మ చూడు..**

బియ్యం అయిపోయాయి అని చెప్పదు. నిండుకున్నాయి అని అంటుంది. అలాగే దీపం ఆరిపోయింది అనదు, ఘనం అయింది లేదా దీపం కొండెక్కింది అంటుంది నల్ల పూసల గొలుసు లేదా మంగళ సూత్రం తెగితే, గొలుసు పెరిగింది అంటుంది. కానీ తెగింది అని అనదు. ఇలా ప్రతీదీ పాజిటివ్ గానే చెపుతుంది తప్ప నెగటివ్ గా చెప్పదు. ఇప్పుడు నువ్వు అడిగిన ప్రశ్న తీసుకుంటే, మనకి గంగ యమునా గోదావరి వంటి నదులను పవిత్రంగా భావిస్తాం వాటిని దైవాలుగా కూడా కొలుస్తాం వాటి నీరు వాడుక కూడా ఆరోగ్యంగా భావిస్తాం. కానీ అన్ని ప్రదేశాల్లో ఆ పవిత్ర నదులు ఉండవు కదా, అందుకే అసలు నీటికే గంగమ్మ అని పేరు పెట్టేసుకున్నాం. అలాగే నీటితో జీవితాలు పెనవేసుకున్న బెస్తవారిని గంగపుత్రులు అంటాం. అంటే గంగ వంటి పవిత్ర నదులు మన జీవితాల్లో ఎంతగా పెనవేసుకున్నాయో చూశావు కదా ఇషాన్ రాణా. నేను కుళాయి నీళ్ల తోనో, చేరువులోనో, యేటి నీళ్ల తోనో స్నానం చేస్తున్నప్పుడు కూడా ఈ శ్లోకం పఠించో లేక ఒక దండం పెట్టో ఆ నీటిని పవిత్ర గంగజాలంగా భావించి స్నానం చేస్తున్నాను అన్న మాట. అలా భావించడం వల్ల మనం మానసికంగా ఒక పాజిటివ్ శరీరానికి ఇస్తున్నాం. అంటే ఈ నీరు పవిత్ర గంగాజలంతో సమానం. నా ఆరోగ్యానికి హాని కలుగకుండు గాక అని. అంటే అలా అనేసుకుంటే అవి నిజంగా గంగ, గోదావరి నీళ్ళు అయి పోతాయా తాతా అని నువ్వు అడగవచ్చు. ఇషాన్ రాణా. దీనికి నేను ఉదాహరణ చెపుతాను. మా చిన్నప్పుడు రైల్లో వెళుతున్నప్పుడు తాగడానికి నీరు ఇలా మినరల్ వాటర్ బాటిల్స్ లో దొరికేది కాదు,ప్లాట్ ఫామ్స్ మీద కుండలతో ఆ తరువాత కుళాయిలు ఆ తరువాత కూలర్స్ లో అందించేవారు. అదే నీరు భయపడకుండా తాగేవారం. ఇప్పుడు చేతిలో కాస్త డబ్బు ఉంటే ఆ నీరు తాగడానికి భయపడుతున్నాం. అందుకని 20 పెట్టి ఒక లీటర్ నీళ్లు కొనుక్కొని తాగుతున్నాం. మరి ఆ సీసాలో దొరికే నీళ్లు నువ్వు ప్రతీ సారీ టెస్ట్ చేసి తాగవు కదా తాత? ఆ సీసా మూత సీల్ సరిగ్గా ఉంటే ఏ అనుమానం లేకుండా తాగేస్తున్నావ్. మరి ఆ కంపనీ వాళ్ళు ఆ సీసాల్లో ఏ బోర్ నీళ్ళో, చెరువు నీళ్ళో పోసి ఉండచ్చు కదా తాత, అలాగే ఈ మధ్య వింటున్నాం ఫ్లాట్ ఫార్మ్ మీద దొరికే ఆ ఖాళీ బాటిల్స్ లో సాధారణ కుళాయి నీరు పోసి దొంగ సీల్ వేసి ట్రైన్స్ లో అమ్ముతున్నారు అని. అయినా మనం అనుమానం పడకుండా తాగుతున్నాం. అంటే దానికి కారణం ఆ సీసా మీద ఉన్న బ్రాండ్ పేరు. అంటే ఆ నీటికి కంపనీ వాళ్ళు ఒక బ్రాండింగ్ చేసాడు. నిజంగా టెస్ట్ చేయక పోయినా ఆ పేరు చూసే మనం ఆ నీటి క్వాలిటీ నమ్ముతున్నాం. అంటే మనసుకి ఒక ధైర్య వచనం చెపుతున్నాం. నేను తాగుతున్న నీరు ఫలానా కంపెనీ స్వచ్ఛమైన నీరు. ఈ నీరు తాగినా నాకు అనారోగ్యం రాదు అని. ఒక వేళ



ప్రయాణంలో కానీ ప్రయాణం అయ్యాక గాని సుస్తీ చేసినా ఈ నీటి వల్ల అని అనుమానించను. అంటే అక్కడ నువ్వు ప్రతీసారీ టెస్ట్ చేయకపోయినా నమ్ముతున్నావ్. అంటే ఇక్కడ ఆ బ్రాండింగ్ నీకు ఒక పాజిటివ్ ఆలోచనని ఇస్తోంది అన్నమాట..ఇషాన్ రాణా కు సమాధానం చెప్పిన తాత. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు.

## ముగిసిన వార్డ్ సభ్యుల రెండవ విడత శిక్షణ కార్యక్రమం



**విజేత,రాయికోడ్ :** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల ఆదర్శ పాఠశాలలో మండల అధికారుల ఆధ్వర్యంలో కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న పలు గ్రామాల వార్డు సభ్యుల రెండవ విడత శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో విజయవంతంగా ముగిసింది.

**ఈ సందర్భంగా మండల అధికారులు మాట్లాడుతూ**

వార్డు సభ్యులందరు తమ తమ వార్డులకే పరిమితం కాకుండా గ్రామంలో తిరుగుతూ గ్రామ సమస్యలను సర్పంచ్, ఉప సర్పంచ్ పై అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించేలా తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

## ప్రయాణికులను గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చడంలో డ్రైవర్ ల పాత్ర కీలకం:ఎస్పీ





**విజేత,జహీరాబాద్ :** రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ ప్రయాణికులను గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చడంలో డ్రైవర్ ల పాత్ర కీలకమని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ అన్నారు.శుక్రవారం అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీ,పస్తాపూర్ చౌరస్తాలలో ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ప్రారంభించారు అలాగే మెడికల్ క్యాంపు ద్వారా ఆర్టీసీ బస్సులు,స్కూల్ బస్సులు,లారీలు,ఆటోలు తదితర వాహనాలు నడిపే డ్రైవర్లకు కంటి చూపు పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్లద్దాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతిఒక్కరు రోడ్డు భద్రత నియమాలను తూచా తప్పకుండా పాటించాలని,రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమమే "అరైవ్ అలైవ్ అని అన్నారు.వేగంగా అభివృద్ధి చెందుతున్న జహీరాబాద్ పట్టణంలో వాహనాలు అధికంగా రాకపోకలు సాగిస్తుండడంతో ట్రాఫిక్ జామ్ కాకుండా ఉండేందుకు సిగ్నల్స్ ఉపయోగపడతాయని కావున ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ గ్రీన్ సిగ్నల్ పడిన తర్వాతే ముందుకు వెళ్లాలని అలాగే తమ వాహనాలను నడిపేటప్పుడు వాహన పత్రాలు దగ్గర పెట్టుకోవాలని బైక్ నడిపేవారు హెల్మెట్, కారు,ఇతర వాహనాలు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని, అలాగే చరవాణిలో మాట్లాడుతూ,మద్యం సేవించి వేగంగా వాహనాలు నడపొద్దని వాహనచోదకులకు సూచించారు మరియు వాహనచోదకులకు కంటిచూపు సరిగ్గా ఉంటేనే పాఠశాలలకు,కాలేజీలకు, కార్యాలయాలకు,ఇతర పనులకు వెళ్లే ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చగలుగుతారని తెలిపారు అలాగే తమ వాహనాల కండిషన్‌ను తరచూ తనిఖీ చేసుకోవాలని ఏదైనా సమస్య వుందనిపిస్తే మెకానిక్ దగ్గర చూపించాలి అని డ్రైవర్లకు సూచించారు.

## గణపురం నుండి హైదరాబాద్
# నూతన బస్ సర్వీస్ ప్రారంభం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**విజేత గణపురం :** గణపురం నుండి హైదరాబాద్ వరకు నూతన బస్ సర్వీసును భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ,జిల్లా ఎస్పీ సంకీర్త్ సంయుక్తంగా శుక్రవారం గణపురం బస్ స్టాండ్ లో ప్రారంభించారు.గణపురం బస్ స్టాండ్‌లో నిర్వహించిన నూతన బస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు హైదరాబాద్ నగరానికి రాకపోకలు సులభతరం చేయడం లక్ష్యంగా ఈ సర్వీసును ప్రారంభించామని తెలిపారు. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, వైద్య సేవలకు వెళ్లే ప్రజలు తదితరులకు ఈ సర్వీసు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని



పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ,ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రవాణా సౌకర్యాలను విస్తరించడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయడంలో రవాణా కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు.జిల్లా ఎస్పీ సంకీర్త్ ప్రయాణికులురోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని, సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు.బస్ స్టాండ్ పరిసరాల్లో ట్రాఫిక్ నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.అనంతరం బస్టాండ్ నుండి పోలీస్ స్టేషన్ వరకు బస్సులో ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,ఆర్టీసీ అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రతిపక్ష నాయకులపై మోడీ ప్రభుత్వం తప్పుడు కేసులు

ఢిల్లీ లో 4వ రోజు యువజన కాంగ్రెస్ శాంతియుత నిరసన కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్.





**విజేత ఖమ్మం :** ప్రజల హక్కుల గురించి న్యాయంగా ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులపై, సమాధానం చెప్పటం చేతకాని బిజెపి ప్రభుత్వం అకారణంగా కేసులు బనాయిస్తుందని ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా వేజండ్ల మాట్లాడుతూ భారత దేశ పౌరుల హక్కులను పణంగా పెట్టి ప్రపంచ దేశాలతో మోడీ ప్రభుత్వం చీకటి ఒప్పందాలు చేసుకుందని, ఈ వైఖరిని తప్పుపడుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు అఖిలభారత యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయభాను చిబ్ ను ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, ఎటువంటి ఆధారాలు లేకుండా గత ఐదు రోజుల క్రితం అరెస్టు చేసి ఇప్పటి వరకు విడుదల చేయకపోవడం దారుణమని, ఈ అరెస్టుకు నిరసనగా గత నాలుగు రోజులు నుండి న్యూఢిల్లీలోని యువజన కాంగ్రెస్ కార్యాలయంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి తో కలిసి వేజండ్ల సాయి తన బృందంతో ఆందోళన చేస్తున్నారని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన మొండి వైఖరి విడనాడి అఖిల భారత యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయభాను చీబ్ ను బేషరతుగా విడుదల చేయకపోతే రెండు రోజుల్లో జంతర్ మంతర్ వద్ద ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని సాయికుమార్ హెచ్చరించారు ఈ కార్యక్రమం లో స్టేట్ సెక్రటరీ జెర్రిపోతుల అంజనీ, ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# యజ్ఞం అంటే ఆత్మ పరిత్యాగం





**విజేత, ఆర్మూర్ :** ఆర్మూర్ మండలం అంకాపూర్ లోని వైదిక ధ్యాన యోగ ఆశ్రమంలో కొనసాగుతున్న అధర్వవేద పారాయణ మహా యజ్ఞాన్ని శుక్రవారం బ్రహ్మాండంగా నిర్వహించారు. ప్రముఖ దేవయానాం యూట్యూబ్ ఛానల్ సృష్టికర్త, శ్రీధరానంద భారతి స్వామి, ప్రసిద్ధ ఆధ్యాత్మిక గ్రంథ కర్త, వైదిక పురోహితులు వేద పునీతానంద భారతి స్వామి ప్రసంగిస్తూ యజ్ఞం అనే పదానికి ఇష్టి, యాగం, క్రతువు మున్నగు పేర్లు ఉన్నాయని చెప్పారు. భూలోకంలో మానవులు దేవతలను ఉద్దేశించి అగ్నిముఖంగా ద్రవ్యాలను సమర్పించే క్రియనే యజ్ఞం అని వివరించారు. మనిషి తనను తాను సంస్కరించుకొని కోరిన కోరికలు నెరవేరడానికి చేసే హోమమే యజ్ఞమని నిఘంటువులు చెబుతున్నాయని అన్నారు. వీటిని ఆచరించడం వల్ల పాపాలు నశించి సుఖశాంతులు కలుగుతాయని పునర్జన్మ లేకుండా చేసుకోవడానికి మానవుడు చేసే ప్రయత్నంలో యజ్ఞం ఒక మార్గమని పురాణాలు చెబుతున్నాయి అని అన్నారు. మరొక విధంగా చెప్పాలంటే యజ్ఞం అంటే ఆత్మ పరిత్యాగం. ఆత్మ జ్ఞానాన్ని ప్రసాదించేది యజ్ఞం.యజ్ఞాలు కామధేనువులాగా జీవుల అభీష్టాలను నెరవేర్చి వారిని ఉన్నత పథగాములుగా చేస్తాయి.వీటిని ఆచరిస్తే జన్మ రాహిత్యం,పరమానంద ప్రాప్తి పొందగలరని, జీవుల నైతిక, ఆర్థిక అభివృద్ధికి ఉపయోగపడతాయని ఋషులు ఉద్బోధించారు అని అన్నారు.నిజామాబాద్ జిల్లా వాసులే కాకుండా అనేక ప్రాంతాల, గ్రామాల నుండి వచ్చిన యజ్ఞ దంపతులు, శ్రోతలు పాల్గొన్నారు.

## తిరునగరి శ్రీహరిచే పిఎం శ్రీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు



**విజేత, బాల్కొండ :** ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ విశ్వతేజాస్ ఫౌండర్ తిరునగరి శ్రీహరిచే లైఫ్ కోచ్ పాల్గొన్న ఉన్నత పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు అవసరమైన నైపుణ్యత వ్యక్తిత్వ వికాసం మరియు యంగ్ మైండ్స్ కౌన్సెలింగ్ పాఠశాల విద్యార్థులకు,స్ఫూర్తిదాయకమైన తరగతులు,మోటివేషనల్ సెషన్స్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఆద్యాంతము అత్యంత ఉత్సాహంగా కొనసాగింది.విద్యార్థులలో ఎంతో ప్రేరణను నింపిందని మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ తెలిపారు.

**టెక్నాలజీప్రభావం :** నిత్యజీవితంలో మార్పులు,సానుకూల దృక్పథం తదితర అంశాలను విద్యార్థుల్లో పెంపొందించడానికి ఆయన ప్రయత్నించారు అనునిత్యం జరుగుతున్న మార్పులకి,పిల్లల్లో చోటు చేసుకుంటున్న టెక్నాలజీ వ్యసనం లాంటి వాటినుండి మేలుకొలుపడానికి ప్రయత్నించినందుకు మండల విద్యాశాఖ అధికారి మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ శ్రీహరి తిరునగరి కృతజ్ఞతలు తెలియజేశారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండలో విద్యార్థుల మానసిక,వ్యక్తిత్వ వికాస పరిణితి కోసం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించడం జరిగింది.సమాజంలో మారుతున్న పోకడలకు,విద్యా వ్యవస్థలో అనునిత్యం జరుగుతున్న మార్పులకి,పిల్లల్లో చోటుచేసుకుంటున్న టెక్నాలజీ వ్యసనం లాంటి విశ్వతేజాస్ ఫౌండర్ ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు లైఫ్ కోచ్ తిరునగరి శ్రీహరి "విజన్ టు విక్టరీ" అనే అంశంపై మాట్లాడుతూ విద్యార్థులు పోటీ ప్రపంచంలో తట్టుకోవాలంటే సృజనాత్మకత, వారు చేసే పనులలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం అత్యవసరమని కథల ద్వారా కళ్ళకు కట్టినట్లు వివరించారు.విద్యార్థులు ఏర్పరచుకునే లక్ష్యం స్పష్టంగా ఉండాలని అనుక్షణం లక్ష్యాన్ని స్మరిస్తూ సాధన చేయాలని తల్లి,తండ్రి, గురువులకు గౌరవం ఇవ్వాలని మనకు సహాయం చేసే వారిపట్ల నిత్యం కృతజ్ఞత తో మెదలాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ కూడా ఆయన యొక్క స్ఫూర్తిదాయక ప్రేరణ తన్మయత్వంలో మునిగిపోయారు.విద్యార్థులు ఒక దశలో ఆయన ప్రసంగానికి తల్లిదండ్రులు,మీకై పడుతున్న కష్టాలను వివరించినప్పుడు కంట తడిపెట్టారు.తమ తల్లిదండ్రులు తమ కొరకు పడుతున్న కష్టాలను గుర్తుకు తెచ్చుకుని తాము కూడా ఉన్నత స్థాయికి ఎదుగుతామని ఆయన ముందు ప్రతిజ్ఞ చేశారు. పదవ తరగతి విద్యార్థులు భవిష్యత్తులో తమ తల్లిదండ్రులు కలలుగన్న కలలను నెరవేరుస్తామన్నారు. అనంతరము ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆయనను ఘనంగా శాలువా మరియు జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎం ప్రశాంత్ కుమార్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ తోనే సమాజ ప్రగతి ..





మానవ మనుగడ సైన్సుతోనే.

చిన్ననాటి నుంచే లక్ష్యం ఏర్పరచుకోవాలి.

సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.

విశ్వశాంతి లో ముగిసిన సైన్స్ వారోత్సవాలు.

**విజేత, సత్తుపల్లి :** సైన్స్ తోనే సమాజ ప్రగతి ఆధారపడి ఉందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం( ఫిబ్రవరి 28)ని పురస్కరించుకొని సత్తుపల్లి పట్టణంలోని విశ్వశాంతి విద్యాలయంలో నిర్వహించిన సైన్స్ వారోత్సవాలు శుక్రవారం నాటితో ముగిశాయి. ముగింపులో భాగంగా విద్యార్థులు రూపొందించిన సుమారు 200 రకాల అంశాలను సైన్స్ ఎక్స్పోలో ప్రదర్శించారు. ఈ ఎగ్జిబిషన్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ... ప్రయోగాల ద్వారా, నేర్చుకోవడం వలన విద్యార్థులలో అవగాహన శక్తి, తెలుసుకోవాలనే కోరిక, సైన్స్ పట్ల ఆసక్తి, ప్రాజెక్టు చేయగలననే ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచె ఒక లక్ష్యం ఏర్పరచుకొని దాని సాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా బేగం కమల్, మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత మాట్లాడుతూ మానవ మనుగడ సైన్స్ తోనే ముడిపడి ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కజూరికి సైన్స్ పట్ల అవగాహన అవసరమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా,వార్డ్ కౌన్సిలర్ అపర్ణ తదితరులు విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం సత్యనారాయణ, అవినాష్,ఉపాధ్యా యులు, విద్యార్థులు మరియు విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించిన సిద్దిపేట నియోజిక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ



**విజేత, సిద్దిపేట :** సిద్దిపేట అర్బన్ మండలం బక్రి చెప్యాల గ్రామంలో పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం కింద మంజూరు అయినా పర్శరాములు నూతన గృహాన్ని ప్రారంభించిన సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఇల్లు అనేది కేవలం నివాసం మాత్రమే కాదు, అది వారి ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి అర్హ కుటుంబానికి గృహ కలను సాకారం చేస్తూ, సామాన్య ప్రజల జీవితాల్లో వెలుగు నింపుతుందని తెలిపారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాస అంజన్న , డీసీసీ మహిళ అడగ్యక్షులు ముద్దం లక్ష్మి,అర్బన్ మండల అధ్యక్షులు బిక్షపతి, నాంచారుపల్లి సర్పంచ్ నర్సింహా రెడ్డి, మరియు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# హరిత ఇంధన విప్లవం: 2030 లక్ష్యాల వైపు దూసుకెళ్తున్న భారత్

(సి.హెచ్.ప్రతాప్)

పర్యావరణ మార్పుల ముప్పు నుండి భూమిని రక్షించడానికి పునరుత్పాదక ఇంధన వనరుల వైపు మొగ్గు చూపడం ఇప్పుడు ఒక ఐచ్ఛికం కాదు, అది ఒక అనివార్యత. భారతదేశం ఈ విషయంలో ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలుస్తోంది. 2026 నాటికి మనం సాధించిన గణాంకాలు మరియు 2030 నాటి లక్ష్యాలను పరిశీలిస్తే, ప్రభుత్వం ఇంధన రంగంలో తీసుకువస్తున్న భారీ మార్పులు స్పష్టంగా కనిపిస్తాయి. హరిత ఇంధన రంగాన్ని మరింత బలోపేతం చేయడం ద్వారా అటు పర్యావరణాన్ని, ఇటు దేశ ఆర్థిక భద్రతను కాపాడుకోవచ్చు. ప్రస్తుత గణాంకాలను పరిశీలిస్తే, 2025-26 ఆర్థిక సంవత్సరం భారతదేశ ఇంధన చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది. జనవరి 31, 2026 నాటికి అందిన అధికారిక లెక్కల ప్రకారం, భారత దేశ మొత్తం విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం సుమారు 520.5 గిగావాట్లకు చేరుకుంది. ఇందులో విశేషం ఏమిటంటే, సుమారు 52.25 శాతం అంటే 272 గిగావాట్ల ఇంధనం శిలాజయేతర వనరుల నుండే వస్తోంది. ఇందులో కేవలం సౌర శక్తి వాటానే 133 గిగావాట్లకు పైగా ఉండటం గమనార్హం. గత ఏడాదితో పోలిస్తే 2025-26లో రికార్డు స్థాయిలో 52,537 మెగావాట్ల అదనపు సామర్థ్యాన్ని జోడించగా, అందులో 75 శాతం వాటా కేవలం పునరుత్పాదక ఇంధనానిదే. గాలి మిల్లుల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ సామర్థ్యం కూడా గణనీయంగా పెరిగింది. సముద్ర తీర ప్రాంతాల్లో గాలి విద్యుత్ ప్రాజెక్టులను ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చేపడుతోంది. ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలు మరింత ప్రతిష్ఠాత్మకంగా ఉన్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరం ముగిసే సమయానికి సౌర విద్యుత్ కేంద్రాల ద్వారా 40 గిగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే, ప్రధానమంత్రి సూర్య ఘర్: ఉచిత విద్యుత్ పథకం వంటి కార్యక్రమాల ద్వారా మార్చి 2026 నాటికి 40 లక్షల గృహాలపై సౌర పలకలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. ఇది సామాన్య ప్రజలను ఇంధన ఉత్పత్తిలో భాగస్వాములను చేస్తూ వారి విద్యుత్ ఖర్చులను తగ్గిస్తోంది. గ్రామాల్లోని పంచాయతీ భవనాలు, పాఠశాలలు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై సౌర ఫలకాలను అమర్చడం ద్వారా స్థానిక అవసరాలను తీర్చుకునేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. దీనివల్ల విద్యుత్ కోతలు తగ్గడమే కాకుండా పర్యావరణ కాలుష్యం కూడా అదుపులోకి వస్తుంది. ఇక 2030-31 లక్ష్యాల విషయానికి వస్తే, భారతదేశం తన జాతీయంగా నిర్ణయించిన సహకార ఒప్పందాలలో భాగంగా 2030 నాటికి 500 గిగావాట్ల శిలాజయేతర ఇంధన సామర్థ్యాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీనికోసం ప్రతి ఏటా సుమారు 50 గిగావాట్ల కొత్త సామర్థ్యాన్ని జోడించాల్సి ఉంటుంది. 2030 నాటికి దేశ మొత్తం విద్యుత్ అవసరాలలో 50 శాతం వాటాను పునరుత్పాదక ఇంధనం ద్వారానే తీర్చాలని ప్రభుత్వం భావిస్తోంది. అంతేకాకుండా, జాతీయ హరిత హైడ్రోజన్ కార్యక్రమం ద్వారా 2030 నాటికి ఏడాదికి 5 మిలియన్ మెట్రిక్ టన్నుల హరిత హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది భారీ పరిశ్రమల నుండి వెలువడే కర్బన ఉద్గారాలను తగ్గించడానికి ఎంతగానో దోహదపడుతుంది. రవాణా రంగంలో కూడా విద్యుత్ వాహనాల వాడకాన్ని పెంచడం ద్వారా శిలాజ ఇంధనాలపై ఆధారపడటం తగ్గుతుంది. ప్రభుత్వ ప్రయత్నాలు విజయవంతం కావాలంటే కేవలం ఉత్పత్తి పెంచితే సరిపోదు, విద్యుత్ సరఫరా వ్యవస్థను ఆధునీకరించడం మరియు విద్యుత్ నిల్వ వ్యవస్థల అభివృద్ధి చేయడం చాలా కీలకం. ఇంధన నిల్వ సామర్థ్యాన్ని పెంచడం ద్వారా సూర్యరశ్మి లేని సమయంలో కూడా నిరంతర విద్యుత్ సరఫరా సాధ్యమవుతుంది. ప్రభుత్వం 2026 ఆదాయ వ్యయ పట్టికలో పునరుత్పాదక ఇంధన రంగానికి నిధులను 39 శాతం పెంచి సుమారు 256.49 కోట్ల రూపాయలను కేటాయించడం ఈ దిశగా పడుతున్న బలమైన అడుగు. ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రభుత్వం రాయితీలను ప్రకటిస్తోంది. విదేశీ సంస్థలు మన దేశంలో హరిత ఇంధన ప్రాజెక్టులను చేపట్టడానికి ఆసక్తి చూపుతున్నాయి. ప్రకృతి వనరులను సమర్థవంతంగా వాడుకుంటూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి ముందుకు సాగితే 2030 నాటికి భారతదేశం హరిత ఇంధన రంగంలో ప్రపంచ కేంద్రంగా మారుతుంది. ఇది కేవలం పర్యావరణానికి మాత్రమే కాకుండా, లక్షలాది మంది యువతకు కొత్త ఉద్యోగ అవకాశాలను కల్పిస్తూ దేశాభివృద్ధికి బాటలు వేస్తుంది. రాబోయే తరాలకు కాలుష్య రహిత స్వచ్ఛమైన గాలిని, భూమిని అందించడం మనందరి బాధ్యత. ప్రతి పౌరుడు ఈ ఇంధన విప్లవంలో భాగస్వామి కావాలి.

# ధర్మం వైపు నిలిచిన విద్యార్థులు



## ఎన్ఐటి వరంగల్ లో 'హనుమాన్ చాలీసా' గెలుపు

**విజేత వరంగల్ ప్రతినిధి :** "ధర్మో రక్షతి రక్షితః" అన్న మాటకు నిలువెత్తు సాక్ష్యంగా నిలిచారు వరంగల్ ఎన్ ఐ టి విద్యార్థులు తమ అస్తిత్వం కోసం, తమ విశ్వాసం కోసం వారు చేసిన పోరాటం కేవలం ఒక విజయం మాత్రమే కాదు అది భక్తికి, పట్టుదలకు దక్కిన నీరాజనం.

**అసలేం జరిగింది**

గత ఏడాదిన్నరగా ప్రతి మంగళవారం పది నిమిషాల పాటు ప్రశాంతంగా సాగుతున్న హనుమాన్ చాలీసా పారాయణాన్ని ఫిబ్రవరి 17న కొందరు అధికారులు అడ్డుకోవడం సంచలనం సృష్టించింది.

**విద్యార్థుల నుంచి మొబైల్ ఫోన్లు లాక్కోవడం**

వార్డెన్ డీన్ స్థాయి వ్యక్తులు వారిని భయభ్రాంతులకు గురిచేయడం చాలీసా పారాయణం ను బలవంతంగా నిలిపివేయడం వంటి చర్యలు హిందూ విద్యార్థుల మనోభావాలను దెబ్బతీశాయి. తిరగబడ్డ హిందూ విద్యార్థులు - లొంగిన అధికారులు తమ హక్కులను కాలరాస్తుంటే విద్యార్థులు మౌనంగా కూర్చోలేదు. భయం నీడలో బ్రతకడం కంటే, ధర్మం కోసం నిలబడటమే మిన్న అని భావించారు. హిందూ విద్యార్థులంతా ఏకతాటిపైకి వచ్చి తమ గళాన్ని వినిపించారు. "హనుమాన్ చాలీసా పారాయణం మా హక్కు" అని నినదించారు. చివరికి విద్యార్థుల సంకల్పం ముందు అడ్డంకులు కరిగిపోయాయి. ఫిబ్రవరి 24న జరిగిన పారాయణంలో సాక్షాత్తూ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ స్వయంగా పాల్గొని, విద్యార్థుల క్రమశిక్షణను, వారి భక్తిని అభినందించడం విశేషం.

**సంఘే శక్తి కలౌ యుగే**

ఎక్కడైతే ఐక్యత ఉంటుందో, ఉంటుందో.. అక్కడ విజయం తప్పక వరిస్తుంది. బెదిరింపులకు లొంగకుండా, తమ సంస్కృతిని కాపాడుకున్న ఎన్ఐటి వరంగల్ హిందూ విద్యార్థులు నేటి యువతకు ఆదర్శప్రాయులు.

# ఖమ్మంలోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో తాతా మధుసూధన్






**విజేత ఖమ్మం :** ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు పేదల గుడిసెలను కూల్చిన పాపం కాంగ్రెస్ పార్టీకి తప్పకుండాతగులుతుంది. బాధితులను పరామర్శించేందుకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వస్తున్న తరుణంలో బాధితులు సమస్య చెప్పుకునేందుకు వెళ్ళొద్దంటూ బెదిరింపులు చేసిన కాంగ్రెస్ నాయకులు.కాంగ్రెస్ వస్తే పక్కా ఇల్లు వస్తుందని ఆశపడి కాంగ్రెస్కు ఓట్లు వేసిన పేద ప్రజలు పేడ్ ఆర్టిస్టులు అయ్యారా? నిరుపేదలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం.అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి బోధన్ స్థలాల్లో కూడా పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చి ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రుల ఒత్తిడి మీదకే మరిచాడా.బిఆర్ఎస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్న ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రులకు ఖమ్మం జిల్లాలో బహిరంగ ప్రజా చర్చకు రావాలని సవాలు చేసిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్.మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వెలుగుమట్ల బాధితుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. బాధితులను పరామర్శించేందుకు వచ్చిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనను విజయవంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అలాగే ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా మిత్రులకు జిల్లా కమిటీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.వెలుగుమట్లలో జరిగిన ఘటన కేవలం కొద్దిమంది సమస్య కాదని, ఇది రాష్ట్రవ్యాప్తంగా పేదలు ఎదుర్కొంటున్న అన్యాయానికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదల ఇళ్ల కూల్చివేతలు, జీవనాధారాల నాశనం వంటి ఘటనలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు.

**కేటీఆర్ గారి హామీలు**

బాధితుల తరపున పూర్తి న్యాయపోరాటం చేయడానికి బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ ఇప్పటికే చర్యలు ప్రారంభించింది. సుప్రీంకోర్టు వరకు వెళ్లాల్సి వచ్చినా ఖర్చులన్నీ పార్టీ భరిస్తుందని ప్రకటించారు.జాతీయ మరియు రాష్ట్ర మానవ హక్కుల సంఘాలకు ఫిర్యాదులు చేయనున్నట్లు తెలిపారు.ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కమిషన్లకు కూడా విజ్ఞప్తి చేయనున్నట్లు వెల్లడించారు.

**బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని కోరుతున్న ప్రధాన డిమాండ్లు**

ఇళ్లు కోల్పోయిన బాధితులకు తక్షణ పునరావాసం కల్పించాలి. కూల్చివేత జరిగిన అదే ప్రదేశంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి బాధితులకు కేటాయించాలి. బాధితులను బెదిరింపులకు గురి చేయకుండా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలి.నిర్బంధంలో ఉన్న వారిని గౌరవప్రదంగా వ్యవహరించి, వారికి తగిన సౌకర్యాలు కల్పించాలి. ప్రభుత్వం పేదల జీవితాలతో చెలగాటమాడడం మానుకోవాలని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పేదల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని, అవసరమైతే ప్రత్యక్ష పోరాటాలకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, జిల్లా నాయకులు ఆర్ జేసీ కృష్ణ, ఉప్పల వెంకటరమణ, బిచ్చల తిరుమల రావు, గుండ్లపల్లి శేషు, మహమ్మద్ తాజుద్దీన్, బంక మల్లన్న , లింగన్న బోయిన సతీష్, బలుసు మురళి కృష్ణ, సద్దాం షేక్, మహమ్మద్ రఫీ, నారమళ్ళ వెంకన్న, ఆర్యంపులి వీరభద్రం మరియు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరులో ఇందిరమ్మ రేవంత్ రెడ్డి కాలనీని ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా








**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి మండలంలో పైలెట్ ప్రాజెక్టు గ్రామం కొత్తూరులో 67 ఇందిరమ్మ ఇళ్లు పేద ప్రజలకు అందించగా ఆ కాలనీకి గతంలో రేకుల కాలనీ అనే పేరు ఉండేది, ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో కాలనీకి "ఇందిరమ్మ, రేవంత్ రెడ్డి కాలనీ అన " పేరు పెట్టుకున్నారు కొత్తూరు రేకుల కాలనీ ప్రజలు.. ఆ కాలనీలో శుక్రవారం నాడు ఇందిరమ్మ రేవంత్ రెడ్డి కాలనీని ప్రారంభించారు ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమయిదయానంద్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.కొత్తూరు గ్రామంలో గ్రామ పెద్దలు దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా, గ్రామ ప్రజలతో కలిసి సీసీ కెమెరాలు ప్రారంభించారు ఎమ్మెల్యే మట్టా.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంవత్సరాల తరబడి గ్రామాల్లో పేద ప్రజలకు ఇళ్ళు లేక అవస్థలు పడుతున్న ప్రజలకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి, రాష్ట్ర మంత్రులు పొంగులేటి,తుమ్మల ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన పేద ప్రజలకు కేటాయించడం జరిగింది.గ్రామాల్లో,పట్టణాలలో, వాడల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుని పండుగలా గృహ ప్రవేశాలు చేసుకుంటున్న ప్రజలను చూసి ఎంతో సంతోషంగా సంతృప్తిగా ఉంది అన్నారు.ఈ కార్యక్రమం లో ఎంఆర్ఓ, ఎంపిడిఓ, హౌసింగ్ ఎఈ,సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ యండి రెహానా బేగం, వైస్ చైర్మన్ బొంతు సుమలత, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు,సత్తుపల్లి పట్టణ కౌన్సిలర్లు,సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ రాం మోహన్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు....

# డ్రైవర్ల చూపు వినికిడి మెరుగైతే ప్రమాదాలు తగ్గుతాయి



నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** డ్రైవర్లలో చూపు సంబంధిత సమస్యలు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణంగా మారుతున్నాయని, సరైన చూపు వినికిడిల ద్వారా నే ప్రమాదాలను నివారించవచ్చని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా చేపట్టిన అరైవ్ అలైవ్ రెండవ దశ కార్యక్రమం నిజామాబాద్ జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నగరంలో డ్రైవర్ల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కంటి, వినికిడి పరీక్ష శిబిరాన్ని కమిషనర్ ప్రారంభించారు. ఈ శిబిరానికి స్థానిక లయన్స్ ఐ హాస్పిటల్ యాజమాన్యం, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి వైద్యుల సహకారంతో భారీ వాహన, ఆటో,అంబులెన్సు డ్రైవర్లకు సమగ్ర కంటి, వినికిడి పరీక్షలు నిర్వహించి, దూరదృష్టి లోపం, చూపు మందగించడం,కంటి ఒత్తిడి వంటి సమస్యలు ఉన్న డ్రైవర్లను గుర్తించారు. చూపు సమస్యలు ఉన్న డ్రైవర్లకు ఉచితంగా కళ్ళజోళ్లు, డ్రాప్స్,మాత్రలు పంపిణీ చేశారు. అనంతరం అత్యవసర సమయం లో సి.పి.ఆర్ చేసి ఏ విధంగా ప్రాణాలు కాపాడవచ్చో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ చట్టాలు, డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్ధతులపై అవగాహన కల్పించారు. అధిక వేగం, లేన్ క్రమశిక్షణ లోపం, అలసటతో వాహనం నడపడం వంటి అంశాలు ప్రమాదాలకు దారి తీస్తాయని వివరించారు. ప్రయాణికుల ప్రాణ భద్రత డ్రైవర్ల బాధ్యతేనని తెలిపారు. అందువల్ల ప్రతి డ్రైవర్ కాలానుగుణంగా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సరైన చూపు, ఆరోగ్యంపై శ్రద్ధ, ట్రాఫిక్ నియమాల కట్టుదిట్టమైన పాటన ద్వారానే ప్రమాదాలను నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా డ్రైవర్లలో అవగాహన పెరిగి, రోడ్డు ప్రమాదాల నివారణకు గణనీయంగా దోహదపడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీ.సీ.పీ (అడ్మిన్) బస్వారెడ్డి, అడిషనల్ డీ.సీ.పీ (ఏ.ఆర్) రామ్ చంద్ర రావు, ఏ.సీ.పీ లు ప్రకాష్, శ్రీనివాస్,వెంకటేశ్వర్ రెడ్డి,రాజశేఖర్, మస్తాన్ అలీ,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్,ఆర్.ఐ లు వినోద్, తిరుపతి, శ్రీనివాస్, ఐరాడ్ మేనేజర్ వర్షా నిహంత్, ఐఎంఏ ప్రెసిడెంట్ డా.విశాల్, సెక్రటరీ హరీష్ స్వామి, లయన్స్ కంటి హాస్పిటల్ సిబ్బంది డా.దీప్తి, అలేఖ్య,వైశాలి, డాక్టర్ వినోద్ కుమార్, డ్రైవర్లు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్రస్వామి రథోత్సవం

పురవీధుల్లో స్వామివారి ఊరేగింపు

అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవములలో భాగంగా శుక్రవారం రోజు అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్రస్వామి పుష్ప రథోత్సవం పురవీధుల్లో డప్పు సప్పులతో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు.పిల్లలు పెద్దలు నృత్యాలు చేస్తూ జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ నినాదలు చేస్తూ అందరిని ఆకట్టుకున్నారు.ఊరేగింపు మధ్యలో దండకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు హనుమంతరావు మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి 20వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారి రథోత్సవం పెద్ద ఎత్తున భక్తులతో పురవీధుల గుండా ఊరేగింపు చేయడం జరిగిందని,పెద్ద ఎత్తున భక్తులు,చిన్నారులు రథోత్సవంలో పాల్గొనడం సంతోషకరమని,పాములపర్తి గ్రామ ప్రజలందరికీ శ్రీ సీతారామచంద్రస్వామి కృపా కటాక్షం కలగాలని కోరుకున్నారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అన్వేష్ త్రిపాఠి,పండితులు దేశాయి కార్తీక్ శర్మ,మాజీ ఎంపీపీ పాండు గౌడ్,మండల బిఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,సర్పంచ్ భవాని బాలకిషన్,ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్,మురికి శ్యాంసుందర్ రావు,చకిలం పుండరీకం,బెల్దే కృష్ణమూర్తి,బేతి వెంకటరెడ్డి,బేతి కిష్టారెడ్డి,బేతి నరేందర్ రెడ్డి మల్లారెడ్డి,తాండా శ్రీనివాస్,సాధుల్ల గౌడ్,బెల్దె అశోక్,బెల్దె నాగేందర్,తలకొక్కుల రాములు,బెల్దె వెంకటేష్,శేఖర్,రమేష్,బచ్చు ఆంజనేయులు,ఉప్పరి నర్సింగరావు,రవి,వెంకటేష్ గౌడ్,సోమ వెంకటేష్,ఎడెల్లి మల్లేశం,తలకొక్కుల ప్రభాకర్,చిన్నబోయిన మల్లేశం,చెక్కల స్వామి,రాజు,ముమ్మడి దొడ్డచారి,లక్ష్మణ్, కర్ణాకర్,మురళి,శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ భక్త బృందం,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ల బాధ్యత స్వీకరణ





**విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన దావ స్వాతి రమేష్ బాబు, వైస్ చైర్మన్ రంగంశెట్టి సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు.బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి ఆధ్వర్యంలో జరిగింది.ఎమ్మెల్యే మాట్లాడుతూ వార్డుల్లో తిరగండి -- ప్రజల సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించండి.ఫీల్డ్‌లో ఉంటేనే వ్యవస్థ బాగుపడుతుంది.ప్రతి కౌన్సిలర్ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలి.పట్టణ ప్రగతికి అందరూ కలిసి కట్టుగా పని చేయాలి.ఎమ్మెల్యే సమక్షంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ దావ స్వాతి రమేష్ బాబు పదవి బాధ్యతలను స్వీకరించారు.అనంతరం నూతన పాలకవర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.ముందుగా ఎమ్మెల్యే కు మున్సిపల్ కమిషనర్ కు వేదపండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన దావా స్వాతి రమేష్ బాబు, వైస్ చైర్మన్ రంగంశెట్టి సత్యనారాయణ ను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు.అనంతరం బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా హాజరై నూతనంగా గెలుపొందిన కౌన్సిలర్లకి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు కు మున్సిపల్ వైస్ చైర్మన్ రంగంశెట్టి సతీష్ లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు మూచర్ల మల్లయ్య,ఏడు మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

వేసవిలో దాహార్తి సమస్య తలెత్తకూడదు

అధికారులతో అర్బన్ ఎమ్మెల్యే,కలెక్టర్ సమీక్ష



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలో సదుపాయాల మెరుగుదల కోసం చేపట్టిన అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వీ.సీ హాల్ లో శుక్రవారం వారు సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై, నగర ప్రగతిపై సమీక్ష జరిపారు. ఆయా శాఖల వారీగా మంజూరైన పనుల గురించి ప్రస్తావిస్తూ ప్రస్తుతం అవి ఏ దశలో ఉన్నాయిఏ మేరకు నిధులు ఖర్చు చేశారు.ఎక్కడెక్కడ సదుపాయాల పునరుద్ధరణ జరిగింది తదితర వివరాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పలు డివిజన్లలో సీ.సీ. బీ.టీ రోడ్ల ప్యాచ్ వర్క్ పనులు, రోడ్ల నిర్మాణాలు



పెండింగ్ లో ఉండగా వాటిని వెంటనే పూర్తి చేయించాలని ఆదేశించారు. ముఖ్యంగా రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని ఎక్కడ కూడా దాహార్తి సమస్య నెలకొనకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అమృత్ పథకం కింద కొత్తగా , మంచి నీటి ట్యాంకులకు గాను , ట్యాంకుల నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయని, మిగితా నాలుగు ట్యాంకుల పనులను కూడా త్వరగా జరిపించాలని అన్నారు. అదేవిధంగా మంచినీటి పైప్ లైన్ విస్తరణ,భూగర్భ డ్రైనేజీ పనులను కూడా వేగంగా పూర్తి చేసేలా చూడాలన్నారు. అవసరమైన అన్ని ప్రాంతాల్లో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని,మహా ప్రస్తానం ఆకృతిలో స్మశాన వాటికను నిర్మించాలని,ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ సముదాయాలను పూర్తి చేయించి, ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాల పరిరక్షణకు పాటుపడుతూ విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పీ.ఎంశ్రీ నిధులతో అర్బన్ ఏరియాలోని ఆరు పాఠశాలల్లో చేపట్టిన పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయించాలని అన్నారు. పన్నులను నూటికి నూరు శాతం వసూలు చేస్తూ ఇరిగేషన్ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అర్బన్ లో ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులు వేగంగా ఇళ్ళ నిర్మాణాలు చేపట్టేలా అవసరమైన తోడ్పాటును అందించాలని అధికారులకు సూచించారు. కాగా అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. సమీక్షా సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు ప్రశాంతం...485 మంది గైర్హాజర్

**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఇంటర్ పరీక్షలు మూడో రోజు ప్రశాంతంగా జరిగాయనీ జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవికుమార్ తెలియజేశారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా జరిగిందని తెలియజేశారు. మొత్తం 485 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజర్ అయ్యారని తెలియజేశారు. మొత్తం 18,605 మంది విద్యార్థులకు గాను 18,120 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలియజేశారు. జనరల్ లో మొత్తం 15,936 మంది విద్యార్థులకు గాను 15,593 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. ఒకేషనల్ లో 2,669 మంది విద్యార్థులకు గాను 2,527 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలియజేశారు. జిల్లాలో మొత్తం 58 పరీక్షాల కేంద్రాలగ్నం 55 పరీక్ష కేంద్రాలను ఈరోజు జిల్లా ఇంటర్ విద్య కన్వీనర్ గా తనతో పాటు జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు, హై పవర్ కమిటీ, సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ లు మొత్తం 54 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి పర్యవేక్షించామని తెలియజేశారు. జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపుడి రవికుమార్ 9 జూనియర్ కళాశాల తనిఖీ చేసి పర్యవేక్షించారు.

# హకీంపేట క్రీడా పాఠశాలలో ప్రవేశాలు

### 4వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం
### విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
### తరిగొప్పుల మండల ఏంఈవో నెల్లుట్ల జానకి

**విజేత, తరిగొప్పుల :** రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని హకీంపేట్‌లో నిర్వహిస్తున్న క్రీడా పాఠశాలలో 2026-27 విద్యాసంవత్సరానికి నాలుగో తరగతిలో ప్రవేశం కోసం నోటిఫికేషన్ విడుదలైందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తరిగొప్పుల మండల ఏంఈవో నెల్లుట్ల జానకి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏంఈవో నెల్లుట్ల జానకి మాట్లాడుతూ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని హకీంపేట్‌లో నిర్వహిస్తున్న క్రీడా పాఠశాలలో 2026-27 విద్యాసంవత్సరానికి నాలుగో తరగతిలో ప్రవేశం కోసం నోటిఫికేషన్ విడుదలైందని,ఎంపిక ప్రక్రియలో భాగంగా మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో 9 రకాల శరీర దారుఢ్య పరీక్షలతో పాటు వైద్య పరీక్షలు పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు (బాలురు) 01.09.2017 నుంచి 31.08.2018 మధ్యలో జన్మించి ఉండాలన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 26 నుంచి మార్చి 4 వరకు https://tgss.telangana. gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాల ఆకస్మిక తనిఖీ

### డిపిఓ మురళి





**విజేత పిట్లం :** కామారెడ్డి జిల్లాలోని పిట్లం మండలంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల మరియు జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలలను డిపిఓ మురళి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల నిర్వహణ, విద్యార్థినుల హాజరు, భోజన వసతి తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు రోజువారీగా తాజా కూరగాయలు తెప్పించుకోవాలని సిబ్బందికి సూచించారు. వారి వెంట ఇంచార్జ్ ఎంపీడీవో నాగరాజు, పిట్లం గ్రామసర్పంచ్ చంద్రశేఖర్, కార్యదర్శి బలరాం, గ్రామపంచాయతీ సభ్యుడు కృష్ణారెడ్డి తదితరులు వెంట ఉన్నారు. మరింత సమాచారం కోసం ఇంచార్జ్ ఎంపీడీవో నాగరాజును సంప్రదించవచ్చని తెలిపారు.

# మార్చ్ 10న ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేయనున్న సత్తన్న



**విజేత మహేశ్వరం :** గాంధీ భవన్ లో జరిగిన రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ గా నూతన నియమితులైన మానకొండూరు శాసన సభ్యులు డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ, ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.అలాగే మార్చి 10 తేదీన చలో ఎల్బీ స్టేడియం వేదికగా సత్తన్న ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం కార్యక్రమం అందరితో విస్తృతంగా విశ్లేషణ జరిపి. అందరు అభిప్రాయాలు మేరకే నిర్ణయం తీసుకున్నారు, ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్, వైస్ చైర్మన్ వత్తుల నారాయణ, ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం నుండి మహేశ్వరం మండలం ఆర్గనైజర్ సెక్రెటరీ బొల్లెపాక జంగయ్య, ఎమ్, ఎమ్.సీ వైస్ చైర్మన్ మైత్రి ఆనంద్ తదితరులు పాల్గొనరు,


# కొరికిశాల మోడల్ స్కూల్ అడ్మిషన్ల కొరకై పాఠశాల

### ఉపాధ్యాయులు విస్తృతస్థాయి ప్రచారం..



**విజేత: జయశంకర్ భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం కోరికిశాల మోడల్ స్కూల్ ఆదర్శ పాఠశాల కళాశాలలో అడ్మిషన్లు ఆరవ తరగతిలో 100 సీట్లకు మరియు 7 ,8 ,9, 10 వ తరగతులలో మిగిలి ఉన్న సీట్లలో అడ్మిషన్లు ప్రారంభమైంది. మొగుళ్ళపల్లి మండలం ప్రాంతంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోగలరని పాఠశాల ఉపాధ్యాయులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. . ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తాళ్లపల్లి రాకేష్, ఉపాధ్యాయులు రామకోటిశ్వర్, శ్రీకాంత్, శ్యాం కుమార్, యార దేవేందర్, అందె కుమార్ తదితరులు పాల్గొన్నారు....

# ఆటో ఢీకొని వ్యక్తి మృతి



**విజేత,పాపన్నపేట :** ఆటో డికోని వ్యక్తీ మృతి చెందగా కుటుంబీకులు పోలీసులకు పిర్యాదు చేసిన సంఘటన మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలో శుక్రవారం జరిగింది. గ్రామస్థులు,పోలీసులు,కుటుంబీకుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రామతీర్థం గ్రామానికి చెందిన కుర్మ సాయిలు(58) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నడు. కాగా గురువారం గ్రామంలో పలు విందుల లో పాల్గొని మండల కేంద్రమైన పాపన్న పేట కు ఓద్విచక్ర వాహనం పై వెళుతున్న క్రమంలో కామారెడ్డి జిల్లా నాగిరెడ్డి పేట మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన ఓ ఆటో మండల కేంద్రమైన పాపన్న పేట నుండి స్వగ్రామానికి అతివేగంగా వెళుతున్న క్రమంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం పై ఉన్న సాయిలు కు డి కొనడంతో కిందపడి గాయాలు కావడంతో ఆటో చాలకుడు క్షతగాత్రుణ్ణి చికిత్స నిమిత్తం పాపన్న పేట ప్రయివేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించి ఇంటివద్ద వదిలి వెళ్ళగా రాత్రి నిద్రించిన మృతుడు శుక్రవారం ఉదయం నిద్ర లేవకపోవడంతో కుటుంబీకులు వెళ్ళి పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు గమనించి వెంటనే గ్రామస్తుల సహకారంతో పాపన్న పేట పోలీసులకు సమాచారం అందివ్వడంతో పాపన్న పేట పోలీసులు హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి మృతుడి భార్య నాగమణి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా మృతుడికి భార్య నాగమణి ముగ్గురు కుమారులు ఉన్నారు.

# మరిపెడ ‘అరైవ్ అలైవ్’ ప్రోగ్రామ్.. రోడ్డు భద్రతపై అవగాహన



**విజేత మరిపెడ :** మరిపెడ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ గౌడ్, ఎస్ఐ లు వీరభద్ర రావు, కోటేశ్వరరావు మరిపెడ పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శు క్రవారం ‘అరైవ్ అలైవ్’ రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మరిపెడ సీఐ రాజ్ కుమార్ మాట్లాడుతూ, మరిపెడ మండల పరిధిలో పనిచేస్తున్న ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించిన చట్టాలు, నియమాలు మరియు జాగ్రత్తలను విపులంగా వివరించారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇన్సూరెన్స్ మరియు ఫిట్‌నెస్ సర్టిఫికేట్ కలిగి ఉండాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయరాదని, అధిక వేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా క్రాసింగ్ మరియు పాదచారుల హక్కులను గౌరవించాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా ఆటోలలో అనుమతించిన సంఖ్యకు మించి ప్రయాణికులను ఎక్కించకూడదని, చిన్నపిల్లలు మరియు మహిళలు ప్రయాణించే సందర్భంలో మరింత జాగ్రత్తగా వాహనం నడపాలని సూచించారు. రాత్రి సమయంలో హెడ్లైట్లు, ఇండికేటర్లు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో ముందుగా పరిశీలించాలని తెలిపారు.ప్రయాణికుల భద్రతను పెంపొందించేందుకు “నా ఆటో నేను సేఫ్ “ కార్యక్రమాన్ని అమలు చేసి, ప్రతి ఆటోలో డ్రైవర్ ఫోటో, మొబైల్ నంబర్ మరియు వాహనం వివరాలు స్పష్టంగా ప్రదర్శించేలా చర్యలు తీసుకున్నారు. ఆటోలకు ప్రత్యేక గుర్తింపు స్టికర్లు అతికించడం ద్వారా పోలీస్ శాఖ పర్యవేక్షణ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఇది ప్రయాణికుల్లో నమ్మకాన్ని పెంపొందించడమే కాకుండా నేరాల నివారణలో కూడా కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. కంటి సమస్యలు ఉన్నవారు వెంటనే చికిత్స పొందాలని సూచించారు. మరిపెడ పరిధిలోని అందరూ డ్రైవర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీఐ గారు కోరారు.ఇలాంటి అవగాహన కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగించబడతాయని, రోడ్డు భద్రతలో ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు.

# మహేశ్వరం మండల అమీర్పేట్ గ్రామ బీజేపీ పార్టీకి భారీ షాక్







### ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ లో చేసిరిన బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి
### దేవాలయ కమిటీ అధ్యక్షుడు. కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సబితా ఇంద్రారెడ్డి

**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం పరిధిలోని అమీర్పేట్ గ్రామ మాజీ ఉప సర్పంచ్, ప్రస్తుత వార్డు సభ్యులు పోతుల నర్సింగ్ పటేల్, మాజీ ఎంపీటీసీ పెంటల రాయప్ప, ఆధ్వర్యంలో, రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, ప్రోద్బలంతో మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామానికి చెందిన బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, కంటెస్టెడ్ సర్పంచ్, కరణ్ కోట్ నందీశ్వర్ , వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు కరణ్ కోట్ మల్లికార్జున్ వార్డు సభ్యులు వర్కల సుధాకర్, కరన్ కోట్ కమల్ ప్రసాద్, కరణ్ కోట్ అశోక్ , వర్కల ఆంజయ,కొత్త పల్లి రమణ, కరణ్ కోట్ జ్ఞానేశ్వర్, కరణ్ కోట్ పాండు, కరణ్ కోట్ దినాకర్, అనుప యాదయ్య, అనుప సామయ్య, దప్పు చెంద్రయ్య, మంచినీళ చంద్రబాబు మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు వారికి గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన .ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు ఓటు అడిగే హక్కు లేదన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు ఒక్క అభివృద్ధి పని మొదలు పెట్టలేదు..తెలంగాణ రాష్ట్రం రెండున్నర సంవత్సర కాలంలో అంధకారంలా మారిందని..బిజెపి పార్టీకి రాష్ట్రం నుండి ఎనిమిది మంది ఎంపీలలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా బడ్జెట్లో మాత్రం గుండు సున్నా అని..కుల మతాల మధ్య చిచ్చులు పెట్టి పబ్బం గడుపుకునే బిజెపి పార్టీని ప్రజలు నమ్మడం లేదని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు నందీశ్వర్, మాట్లాడుతూ :- బిజెపి పార్టీ దగా మోసాలను పసిగట్టి ఆ పార్టీ నుంచి బయటికి రావడం జరిగిందని, అలాగే మహేశ్వరం నియోజకవర్గంలో సబితా ఇంద్రారెడ్డి,చేసిన అభివృద్ధి పనులకు ఆకర్షితులమై సబితమ్మ బాటలో గ్రామ అభివృద్ధి కొరకు బిఆర్ఎస్ పార్టీలో చేరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బలిదానాలతో వచ్చిన తెలంగాణలో..

### చదువుల కోసం నిధులు లేవనడం సిగ్గుచేటు
### వేముల మహేందర్ గౌడ్



**విజేత:జయశంకర్ భూపాలపల్లి :** విద్యార్థుల బలిదానాలతో వచ్చిన తెలంగాణలో వారి చదువుల కోసం నిధులు లేవనడం సిగ్గుచేటని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్మెంట్ రాక 22 లక్షల మంది పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే..ప్రభుత్వం మాత్రం రూ. 5 వేల కోట్లతో గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రయత్నించడం దారుణమన్నారు. శుక్రవారం మహేందర్ గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదలతో పాటు ప్రతి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు పూర్తి ఫీజులను చెల్లిస్తామని హామీనిచ్చారని, కానీ నేటి వరకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. ఇటు ప్రభుత్వం నిధులు విడుదల చేయక, అటు కళాశాల యజమాన్యాలు ఫీజులు కట్టాలని ఒత్తిడి చేయడంతో తీవ్ర మానసికక్షోభకు గురై రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 22 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని, ఫీజు రీయింబర్స్మెంట్ అనేది ప్రైవేట్ కళాశాల యజమాన్యాలకు..ప్రభుత్వాలకు మధ్యన పంచాయతీ కాదని, ఇది 22 లక్షల మంది పేద విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన విషయమని ఆయన వెల్లడించారు. ప్రభుత్వం ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను చెల్లించేంతవరకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలను చేపడతామన్నారు. త్వరలోనే బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించాలని రాష్ట్ర గవర్నర్, మంత్రులు, డిప్యూటీ సీఎం, సీఎంలను కలిసి విన్నవిస్తామని, సానుకూలమైన నిర్ణయం రాకుంటే మార్చి 16 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వేలాది మంది విద్యార్థులతో అసెంబ్లీని ముట్టడిస్తామని మహేందర్ గౌడ్ హెచ్చరించారు.

# కందుకూరు మండలం బిజెపి పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి







### ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
### అందెల శ్రీరాముడు యాదవ్

**విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల బిజెపి అధ్యక్షులు నిమ్మ అంజి రెడ్డి,ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి మండల విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొప్పు బాషా, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ శ్రీరాములు , రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్ లను, ఉప సర్పంచ్ లను, వార్డు మెంబర్లను వారు ఘనంగా సన్మానించారు. అనంతరం కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జన్మదిన పురస్కరించుకొని మండలంలోని వివిధ పాఠశాలలో పదవ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు జే.కే.యం.ఆర్ ఫౌండేషన్ ద్వారా ప్రోత్సాహక చెక్కులను అందించారు. అనంతరం కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాట్లాడుతూ కందుకూరు మండలంలో అధికార కాంగ్రెస్ పార్టీని కాదని మండల ప్రజలందరూ భారతీయ జనతా పార్టీకి అపూర్వ విజయాన్ని అందించి 12 సర్పంచ్లను గెలిపించుకున్నారని...వాళ్ల నమ్మకాన్ని అదేవిధంగా కొనసాగించేలా గ్రామ అభివృద్ధికి కట్టుబడి పని చేయాలని... అభివృద్ధి కొరకు అన్ని విధాలుగా సహకరిస్తానని తెలిపారు. శ్రీరాములు మాట్లాడుతూ రానున్న ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు సాద మల్లారెడ్డి, లక్ష్మణ్ ముదిరాజ్, అమరేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, బూత్ అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని ఇబ్బందులు ఎదురైనా....చదువును ఆపొద్దు









### విద్యార్థినులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉద్బోధ
### కోటగల్లి బాలికల పాఠశాలలో పునర్వినియోగ సానిటరీ ప్యాడ్లు పంపిణీ

**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఎన్ని ఇబ్బందులు ఎదురైనా...చదువును అర్థాంతరంగా ఆపొద్దని, ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో చక్కగా స్థిరపడాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థినులకు ఉద్బోధ చేశారు. నిజామాబాద్ నగరంలోని కోటగల్లి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు కలెక్టర్ చేతుల మీదుగా శుక్రవారం పునర్వినియోగ సానిటరీ ప్యాడ్లు పంపిణీ చేశారు. రోటరీ క్లబ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలు సంయుక్తంగా 60 వేల పునర్వినియోగ సానిటరీ ప్యాడ్లను బాలికలకు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం కోటగల్లి బాలికల పాఠశాలలో 650 మంది బాలికలకు సానిటరీ ప్యాడ్లు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఈ ప్యాడ్లను ఏడాది కాలం పాటు పునర్వినియోగం చేసుకోవచ్చని, వీటిని వాడిన అనంతరం శుభ్రపర్చుకుని చక్కగా ఆరబెట్టుకుంటే, తిరిగి వాటినే వినియోగించుకోవచ్చని సూచించారు. నెలసరి విషయంలో బాలికలు ఆందోళనకు లోను కావద్దని, మహిళలకు ఇది ప్రకృతి సహజంగా జరిగే పరిణామమని అన్నారు. హార్మోన్ల సమతుల్యత లోపిస్తే వైద్య పరీక్షలు జరిపించుకోవాలని సూచించారు. బాలికలు వ్యక్తిగత శుభ్రతను పాటిస్తూ, ఆరోగ్యాల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని, బలవర్ధకమైన ఆహార పదార్థాలు తీసుకోవాలని అన్నారు. విద్యతోనే సమాజంలో ఉన్నత స్థానం, గౌరవం లభిస్తుందని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా విద్యార్జనను కొనసాగించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్.బీ.ఐ రీజినల్ మేనేజర్ మహేశ్వరం, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ సునీల్, పాఠశాల హెచ్.ఎం సాయరెడ్డి, ఎస్.బీ.ఐ, రోటరీ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో రాణించిన కృష్ణవేణి విద్యార్థులు



**విజేత,రాయికల్:** రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి సీఎం కప్ కిక్ బాక్సింగ్ పోటీలలో ఆర్. అక్షయ్, పి.కృష్ణ అనే విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారు. అలాగే జి. మనోజ్, ఆర్.మనింద్ర అనే విద్యార్థులు జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచారు.ఈ విద్యార్థులను శుక్రవారం జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వారిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిక్ బాక్సింగ్ అధ్యక్షులు మోర సుమన్,పాఠశాల ప్రిన్సిపాల్ జూపెల్లి వేణుగోపాలరావు, జిల్లా కిక్ బాక్సింగ్ ఆఫీసర్ రవికుమార్,కోచ్ రామానుజన్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం చౌరస్తాలో అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలే ఉండాలి

ఇతర విగ్రహాలు పెడితే గొడవలు జరిగే ఆస్కారం

ఇతర విగ్రహాల వల్ల మత ఘర్షణ జరిగే అవకాశం

శివాజీ కానీ ఇతర విగ్రహాలు ఇతర చౌరస్తాలో పెట్టుకోవచ్చు





**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్న చౌరస్తాలో ఇంతకుముందు ఉన్నట్టుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు విగ్రహాలు మాత్రమే ఉండాలని అక్కడ ఇతర విగ్రహాలు ఏర్పాటు చేయడం వల్ల ఘర్షలను ఏర్పడే అవకాశం ఉంటుందని అందుకని అక్కడ ఎంతో ముందుకు ఉన్నట్టు ఆ విగ్రహాలు మాత్రమే ఉండాలని ఇతర విగ్రహాలు అక్కడ పెట్టి లేనిపోని మత ఘర్షణలకు దారితీసే ఆకాశం ఇవ్వకూడదని అన్నారు. గ్రామంలో ఇప్పటివరకు మహేశ్వరంలో ప్రశాంతంగా ఉన్న వాతావరణాన్ని ఉద్రిక్తతలుగా ఏర్పడే విధంగా కొత్తగా ఎలాంటి చర్యలు తీసుకోకూడదని అంబేద్కర్ చౌరస్తా ఇప్పటి నుంచో గత 40 సంవత్సరాలుగా పేరు ఉందని ఆ పేరును పాడు చేయద్దని కోరారు. ఎమ్మార్వో అప్పలనాయుడు కు మహేశ్వరం గ్రామపంచాయతీకి వినతి పత్రం అందించారు , అక్కడ ఎలాంటి ఇబ్బందుల గురిచేసిన ఊరుకునే ప్రసక్తే లేదని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ఆగమయ్య, చెన్నయ్య , లాజర్ దేవేందర్, రవి, పెద్దలు నరసింహ, ఆనందం, సంజీవ, భూష, శ్రీరాములు, నరసింహ, సుభాష్, యాదగిరి, సత్తయ్య, మహేందర్ , చందు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు ,

## మార్చి 1న కాగజ్ నగర్లో 24 కుండీయ గాయత్రీ మహా యజ్ఞం



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్లోని గాయత్రీ శక్తిపీఠ్ ఆలయంలో మార్చి 1న 24 కుండీయ గాయత్రీ మహా యజ్ఞం నిర్వహించనున్నట్లు సిర్పూర్ పేపర్ మిల్స్ టెంపుల్ కమిటీ, గాయత్రీ పరివార్ వెల్లడించారు. హరిద్వార్ శాంతికుంజ్ మార్గదర్శకత్వంలో జరిగే ఈ కార్యక్రమంలో ఫిబ్రవరి 28న మంగళ కలశ యాత్ర, మార్చి 1న ఉదయం 9:30 గంటలకు మహా యజ్ఞం, అనంతరం పూర్ణాహుతి ఉంటాయి. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మిశ్రా , ప్రెసిడెంట్ అనోల్లే కుమార్, గిరి, గిరీష్ రాయ్, సురేందర్ నర్కడే, లక్ష్మారెడ్డి, శాంతికుంజ్ ప్రతినిధులు శివాజీరావు, రాంనాథ్ సింగ్, జైసింగ్ తదితరులు పాల్గొంటారు.

## ఎమ్మెల్సీ దండే విఠల్కు వినతిపత్రం అందజేసిన మాలి సంఘంనాయకులు



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ పట్టణంలో శుక్రవారం మాలి సంఘం నాయకులు ఎమ్మెల్సీ దండే విఠల్ స్వగృహంలో ఆయనను కలిసి, మాలి కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చేలా పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. కాంగ్రెస్ ఎంపీల ద్వారా ఈ అంశాన్ని పార్లమెంట్లో ప్రస్తావించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లేంగురే శ్యామ్ రావు, జిల్లా అధ్యక్షుడు సెండే వాసు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వసంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి నికురే గంగారం తదితర నాయకులు పాల్గొన్నారు

## కాగజ్ నగర్లో 15 సీసీ కెమెరాల ప్రారంభం భద్రతకు బలోపేతం





**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ పట్టణంలో ప్రజా భద్రతను పటిష్ఠం చేసేందుకు పోలీసులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సహకారంతో 15 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ నితికా పంత్ పాత కిమ్స్ ఆసుపత్రి వద్ద వీటిని ప్రారంభించారు. బస్టాండ్, ఎన్టీఆర్ చౌరస్తా, ఆసిఫాబాద్, సిర్పూర్ వైపు ప్రధాన రహదారుల వంటి కీలక ప్రాంతాల్లో వీటిని అమర్చారు. నేరాల నియంత్రణ, ట్రాఫిక్ పర్యవేక్షణకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని ఎస్పీ తెలిపారు.

## గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యులు కీలక పాత్ర పోషించాలి.-- ఎంపీ ఓ సుష్మ

గ్రామ స్వరాజ్యమే లక్ష్యం వార్డు సభ్యులకు దిశా నిర్దేశం.



**విజేత,రాయికల్ :** రాయికల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గత ఐదు రోజులుగా 2వ బ్యాచ్ 18 గ్రామాల వార్డ్ సభ్యులకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి రాయికల్ ఎం.పీ.వో. సుష్మా ముఖ్య అతిథిగా హాజరై వార్డు సభ్యులు గ్రామఅభివృధి లో కీలక పాత్ర పోషించాలని సూచించారు. శిక్షకులు దేవదాస్ మాట్లాడుతూ వార్డ్ సభ్యులు తమ పరిధిలోని సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించడంలో వారి భాధ్యతను, త్రాగునీరు, పారిశుధ్యం, మరియు వీధి దీపాల నిర్వహణలో వార్డు సభ్యుల పాత్రను వివరించారు. సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు చేరవేయడంలో వార్డ్ సభ్యులు క్రియాశీలకంగా వ్యవహరించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం లో సహా శిక్షకులు కృష్ణ చైతన్య, తిరుపతి, నరేష్ పాల్గొన్నారు.ఈ 5 రోజుల శిక్షణ వల్ల నిధుల వినియోగం, ప్రజల జీవన నాణ్యత పెంచడం కోసం ఏమి చెయాలి, ఎలా చేయాలి ప్రజల భాగస్వామ్యంతో గ్రామ ప్రణాళికను ఎలా సిద్ధం చేయాలనే విషయాలపై స్పష్టత వచ్చిందని శిక్షణ పొందిన వార్డు సభ్యులుతెలిపారు.

## 4 వ వార్డ్ కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్ కు ఘన సన్మానం



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 4 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా ఇటీవల ఘన విజయం సాధించిన రొట్టెల శ్రీనివాస్ ను శుక్రవారం ప్రజ్ఞాపూర్ లో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన మర్కూక్ మండలం నరసన్నపేట సర్పంచ్ బాల నరసయ్య ఉపసర్పంచ్ రాంరెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రొట్టెల శ్రీనివాస్ ప్రజా నాయకుడు ప్రజల మనిషి అని పార్టీలకు అతీతంగా అందరితో మమేకమై మంచి పేరు తెచ్చుకున్న రొట్టెల శ్రీనివాస్ రాజకీయంలో రాణించి 4 వ వార్డ్ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి కృషి చేస్తాయి

జగిత్యాల ఎమ్మెల్యేడా :సంజయ్ కుమార్




**విజేత,రాయికల్ :** జగిత్యాల జిల్లారాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో 12 లక్షల రూ:లనిధులతో అంగన్వాడి నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి చేస్తున్నాయి.పేద మధ్య తరగతి ప్రజల పిల్లలు ప్రైవేట్ ప్లే స్కూల్ తరహా మౌలిక సదుపాయాలు నాణ్యమైన బోధన కల్పించే విధంగా అంగన్వాడిల బలోపేతానికి చర్యలు చేపట్టింది. ప్రభుత్వం తో కలిసి పని చేసి గ్రామాల అభివృద్ధి కి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. రైతులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉందని,రైతు భరోసా నిధులు త్వరలో విడుదల చేస్తామని అన్నారు. ఏకకాలంలో 21వేల కోట్ల రూ. ల. రుణ మాఫీ చేసిన



ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిది. విద్య తో సామాజిక అసమానతలు తొలగుతాయి, ఎవరు దోచుకొనిది విద్య మాత్రమే,విద్యా శాఖ మంత్రి గా ముఖ్యమంత్రి విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఈజీఎస్ పేరు మార్చి నిబంధనలు కఠినతరం చేయటం వల్ల తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతుందని, రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రజా ప్రతినిధులు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా కార్యాచరణ చేపట్టాలి. గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులు,ఉపాధి హామీ పనుల విషయంలో అన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోల శ్రీనివాస్ ,ఏనుగు మల్లారెడ్డి,సర్పంచ్ అంజా గౌడ్,ఉప సర్పంచ్ చాంద్ పాషా,సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు బెజ్జంకి మోహన్ ,ఎంపీడీవో చిరంజీవి డి. ఈ. మిలింద్,ఎంపీవో సుష్మా, ఏ ఈ ప్రసాద్,మాజీ సర్పంచ్ గోపి,రమేష్,మాజీ ఏఎంసి డైరెక్టర్ తిరుపతి గౌడ్,మాజీ ఎంపిటిసి గంగాధర్, మాజీ కో ఆప్షన్స్ ముఖిద్, సీడీపీఓ మమత,నాయకులు ఆది రెడ్డి,వెంకన్న,శేఖర్ గౌడ్,శ్రీనివాస్,మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉప సర్పంచ్ ఆళ్ల గోపాల్ రెడ్డి తండ్రి ఆళ్ల మల్లారెడ్డి మృతి..




**విజేత: జయశంకర్ భూపాలపల్లి:** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం మోట్లపల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. మాజీ ఉపసర్పంచ్ ఆళ్ల గోపాల్ రెడ్డి తండ్రి అనారోగ్య కారణాలవల్ల మృతి చెందాడు గ్రామంలోని ప్రజలు పలువురు నేతలు గోపాల్ రెడ్డి ని పరామర్శించి మృతదేహానికి నివాళులర్పించి వారికి ఆత్మ శాంతి చేకూర్చాలని స్వర్గలోక ప్రాప్తి కలగాలని వేడుకున్నట్లు తెలిపారు.

## ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్..





**విజేత: జయశంకర్ భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం బస్ స్టేషన్లో గణపురం నుండి హైదరాబాద్కు (వయా ములుగు) వెళ్లే ఆర్.టీ.సీ బస్ సర్వీసును జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ , జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తో కలిసి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావులి జెండా ఊపి ప్రారంభించారు. బస్ స్టేషన్ నుండి పోలీస్ స్టేషన్ వరకు బస్ లో ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,గణపురం మండల ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్ష నెరవేరిన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు హైదరాబాద్ వంటి మహానగరానికి నేరుగా ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు మరియు అత్యవసర వైద్య అవసరాల కోసం వెళ్లే వారికి ఎంతో ఉపయోగం కలుగుతుందని తెలిపారు.ములుగు మార్గంగా ఈ సర్వీస్ నడవడం వల్ల మార్గమధ్యంలోని గ్రామాల ప్రజలకు కూడా ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం రవాణా రంగాన్ని మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు, పార్టీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## పిట్లం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహణ




**విజేత పిట్లం :** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. మొత్తం 344 మంది విద్యార్థులు హాజరుకావలసి ఉండగా, 335 మంది పరీక్షలకు హాజరయ్యారు. 9 మంది గైర్హాజరైనట్లు కళాశాల వర్గాలు వెల్లడించాయి. పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందస్తుగా చేపట్టగా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదు. అధికారులు పర్యవేక్షణలో పరీక్షలు సక్రమంగా సాగినట్లు తెలిపారు.

## ఆధునిక చట్టాలపై అవగాహన

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

రాయికల్ ఎస్సై సి.హెచ్. సుధీర్ రావు





**విజేత,రాయికల్ :** పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని కొందరు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని రాయికల్ ఎస్సై చిట్నేని సుధీర్ రావు అన్నారు. శుక్రవారం రాయికల్ మండలంలోని భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ సూచనలను అనుసరించి పోలీస్ కళా బృందంచే సైబర్ నేరాలు, గంజాయి నిర్మూలన, ట్రాఫిక్ నియమాలు, సామాజిక రుగ్మతలు,మూఢనమ్మకాలు, రోడ్డు భద్రతా నియమావళిలో భాగంగా అరైవ్ –అలైవ్ కార్యక్రమం మరియు ఆధునిక చట్టాల పైన అవగాహన కల్పించారు.విద్యార్థినీ విద్యార్థులు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని చెడు వ్యసనాలకు దూరంగా ఉంటామని ప్రతినబూనినారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మార్పు వస్తుందని పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బొల్లె చిన్నయ్య,ఉపాధ్యాయులు శంకరయ్య,సత్యనారాయణ, సహబజ్ హుస్సేన్, సంజయ్ కుమార్,వేణుగోపాల్, సురేష్,పుష్పలత,భవానీ,శైలజ, పోలీస్ కళా బృందం పోలీస్ కానిస్టేబుల్,మనోజ్ కుమార్,గడ్డం రమేష్,కమల్, సతీష్, లక్ష్మణ్,హన్మాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి కేంద్రాల్లో నాణ్యమైన పౌష్టికాహారం



**విజేత ఇల్లంతకుంట :** అంగన్ వాడి కేంద్రాల్లో నాణ్యమైన పౌష్టికాహారంతో పాటు చిన్నారులకు మెరుగైన విద్యానందించడం జరుగుతుందని మండలంలోని రహీంఖాన్ పేట గ్రామ సర్పంచ్ కముటం లావణ్య,ఉపసర్పంచ్ గడ్డమీది పద్మ అన్నారు.శుక్రవారం రహీంఖాన్ పేట అంగన్ వాడి కేంద్రంలో చిన్నారులకు యూనిఫామ్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం గర్భిణులు, బాలింతలతో పాటు, మూడేళ్ళ లోపు చిన్నారులకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు.అనంతరం సర్పంచ్ కముటం లావణ్య, ఉపసర్పంచ్ గడ్డమీది పద్మ, పంచాయతీ కార్యదర్శి పులి సంధ్యను శాలువాలతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు దర్శనాల స్వప్న, గుంటి ఐలవ్వ, ఏఎన్ఎం స్వరూప, ఆశ కార్యకర్త ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

## మాసాయిపేట జడ్పీహెచ్ ఎస్ స్కూల్లో స్వయం పాలన దినోత్సవం



**విజేత, మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలోనీ జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో స్వయం పాలన దినోత్సవం జరుపుకున్నారు .విద్యార్థులు ఉపాధ్యాయులుగా బోధించారు విద్యార్థులు బోధించేటప్పుడు ఉపాధ్యాయుల కష్టం విలువ తెలుసుకున్నామని ఈ అనుభవం మాకు గొప్ప అనుభూతిని ఇచ్చిందని తెలిపారు.పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇది మొదటి మెట్ట ని ఇక్కడి నుండి విద్యార్థి జీవితం ప్రారంభమవుతుందని ఎక్కడైనా క్రమశిక్షణ అవసరమని క్రమశిక్షణ కఠినమైన సాధన విద్యార్థిని ఉన్నత స్థాయిలో నిలబెడుతుందని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు వివిధ పాత్రలలో తమ ప్రతిభ కనబరిచారు . జిల్లా కలెక్టర్ హారిక , మండల తాహసిల్దార్ ఇందు, చింటూ, డిఇఓ కృతిక ,హెచ్ఎం భార్గవి, పీటి అక్షిత ,ఎంఈఓ గా అఖిల్ ఉపాధ్యాయులుగా కే కీర్తన ,కే సాయి ప్రియ ,సాయి దివ్య, వై రోహిత్ ,వినయ్ ఏ శివ సాయి, మరియు పూజ ఉపాధ్యాయుల వ్యవహరించారు స్కూల్ ఉపాధ్యాయులు అబ్జర్వేషన్ లో జరిగింది.ఈ కార్యక్రమం లో హెచ్ఎం మరియు ఎంఈఓ మధుసూదన్ రావు ,రంగారెడ్డి, హరి రంజన్ శర్మ ధర్మపురి ఉపాధ్యాయ బృందం పర్యవేక్షించారు.

# పసుపు కొనుగోళ్లపై రాష్ట్ర--కేంద్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి

**నిజామాబాద్ మార్కెట్ యార్డ్ లో ఈ నామ్ ద్వారా కాకుండా బహిరంగ వేలం ద్వారా కొనుగోళ్లతో రైతులకు నష్టం జరుగుతుంది**

**ఈ - నామ్ లో సాంకేతిక సమస్యలు వెంటనే పరిష్కరించాలి**

**పసుపు రైతులను మోసం చేసే చర్యలను సహించేది లేదు.**

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**



**విజేత,నిజామాబాద్ :** పసుపు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు అత్యంత బాధాకరమని,నిజామాబాద్ మార్కెట్ యార్డ్‌లో పసుపు కొనుగోలు ప్రక్రియలో ఈ-నామ్ లో ఏర్పడిన సాంకేతిక లోపాల వల్ల పసుపు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి గారు ఆగ్రహం వెలిబుచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఇప్పటికే పాత ఈ-నామ్ విధానంలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ, సరైన శిక్షణ లేకుండా, సాంకేతిక సదుపాయాలు సిద్ధం చేయకుండా కొత్త ఈ-నామ్ విధానాన్ని అమలు చేయడం వల్ల ఏర్పడిన సాంకేతిక లోపాలతో పసుపు కొనుగోళ్ళ విషయంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. నిజామాబాద్ మార్కెట్ యార్డ్ కి పసుపు పంట గణనీయంగా వచ్చినా, ప్రభుత్వాలు ఎలాంటి ముందస్తు ప్రణాళిక లేక కొనుగోలు సక్రమంగ చేయడంలో విఫలమయ్యాయి. ఫలితంగా రైతులు ప్రతిసారి పంటను అమ్ముకోవడానికి మూడునాలుగు రోజులు పడిగాపులు కాసి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పసుపు పంటతో నిజామాబాద్ జిల్లా దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉన్న నేపథ్యంలో, రైతులకు ఇబ్బందులు కలిగేలా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వ్యవహరించడం అన్యాయమని పేర్కొన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల మార్కెట్ యార్డ్‌లో పసుపు రైతులు తమ పసుపును అమ్ముకోవడానికి రోజుల తరబడి వేచి చూడాల్సిన దుస్థితి ఉందని అన్నారు.పారదర్శకత లేకుండా బహిరంగ వేలం ద్వారా పసుపు కొనుగోలు చేయడం ద్వారా రైతులకు నష్టం జరిగి దళారులకు లాభం చేకూర్చడాన్ని ఎమ్మెల్యే తప్పు పట్టారు.మార్కెట్ యార్డ్ కి పసుపు తీసుకొచ్చి మూడు నాలుగు రోజులైనా సరైన ధరకు పంట కొనుగోలు చేయకుండా రైతులను నష్టపరిచే ప్రయత్నం దళారులు చేసే అవకాశం ఉందని అన్నారు.దళారులు సిండికెట్ అయ్యి పసుపు రైతులకు నష్టం కలిగిస్తే సహించేది లేదని,పసుపు రైతులకు నష్టం జరిగితే ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలి అని అన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, ఈ-నామ్ విధానంలో ఉన్న సాంకేతిక సమస్యలను పరిష్కరించాలని, దళారుల ద్వారా పసుపు రైతులు మోసపోకుండా చూడాలని వేముల ప్రశాంత్ రెడ్డి గారు డిమాండ్ చేశారు.రైతుల పక్షాన ఎల్లప్పుడూ నిలబడతామని, సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున పసుపు రైతుల పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే వేముల హెచ్చరించారు.

# ఎంపీ చొరవతో ఆగిన హుబ్లీ ఎక్స్‌ప్రెస్







**సంతోషం వ్యక్తం చేసిన బషీరాబాద్ మండల ప్రజలు**

**ఎంపీ ని సన్మానించిన ప్రజలు ప్రజా ప్రతినిధులు**

**విజేత తాండూరు :** వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలోని బషీరాబాద్ మండల పరిధిలోని నవాంద్గిలో హుబ్లీ ట్రైన్ సైరన్ కూత సంతోషాన్ని పంచింది. ఎన్నో ఏళ్లుగా హల్టింగ్ కోసం చేసిన పోరాటం ఫలించింది. బషీరాబాద్ మండల ప్రజలకు ఇచ్చిన హామీని చేవేళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నెరవేర్చుకున్నారు. శుక్రవారం బషీరాబాద్ మండలం నవాంద్గి రైల్వే స్టేషన్ లో హుబ్లీ ట్రైన్ నిలుపుదల సేవలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి చేవేళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలు హాజరయ్యారు. సరిగ్గా సమయానికి హుబ్లీ ట్రైన్ స్టేషన్‌కు చేరుకుంది. అందమైన పువ్వులతో ట్రైన్‌ను అలంకరించారు. ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితో కలిసి ట్రైన్ పైలెట్, ప్రతినిధులను సన్మానించారు. అనంతరం జెండా ఊపి రైలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆ వెంటనే అదే ట్రైన్‌లో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, స్థానిక నేతలు ప్రయాణించారు. నావంద్గి నుంచి తాండూరు వరకు ప్రయాణించారు. అక్కడ మీడియాతో మాట్లాడారు. ఎంపీ మాట్లాడుతూ రెండున్నరేళ్లనుంచి నవాంద్గిలో హుబ్లీ ట్రైన్‌ను నిలపాలని ప్రయత్నాలు చేయడం జరిగిందన్నారు. ప్రధాన మంత్రి, రైల్వే మంత్రులు, జీఎం, ఏజీఎంలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాపై నవాంద్గి ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నెరవేర్చడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ హుబ్లీ ట్రైన్ నిలుపుదల విషయంలో తాము కూడా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని గుర్తుచేశారు. నవాంద్గిలో హుబ్లీ ట్రైన్ నిలుపుల చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సౌకర్యంతో ఇక్కడి ప్రజలకు, ప్రయాణికులకు ఎంతో మేలు జరగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాలేశ్వర్ గుప్త, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్, నవాంద్గి సర్పంచ్ వెంకటేష్ మహరాజ్, మార్కెట్ కమిటి చైర్మన్ మాధవరెడ్డి, ఆత్మ కమిటి చైర్మన్ శంకర్ రెడ్డి, డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ రాకేష్ మహరాజ్, సొసైటీ మాజీ చైర్మన్ వెంకట్ రాంరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, క్యాద్గిరా మాజీ ఎంపీటీసీ నాగేంద్రయ్య, డాక్టర్ జయరాం చారి,స్థానికులు తదితరులు ఉన్నారు.




# పిల్లల ప్రతిభకు బాల మేళా ఒక వేదిక

**సర్పంచ్ కుంజా వినోద్**

**విజేత, ములకలపల్లి :** విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మక విషయాలను వెలికితీయటానికి నిర్వహించే కార్యక్రమం బాలమేల 2.0 కార్యక్రమం అని జగన్నాధపురం కాంప్లెక్స్ పరిధిలో నిర్వహించే బాలమేళా కార్యక్రమంలో జగన్నాధపురం కాంప్లెక్స్ హెచ్ఎం వెంకట్ నర్సమ్మ అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ కుంజా వినోద్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకుంటే ఉపాధ్యాయులు వారిని భావి భారత ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎఫ్ ఎం శంకర్, ఎస్ ఆర్ పి, సిఆర్పి, డిఆర్పి, ఉపాధ్యాయులు, కాంప్లెక్స్ స్థాయిలో ఉన్న అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎలాంటి గ్యారెంటీ అవసరం లేకుండానే రూ.1.25 లక్షల లోన్! ఎలా పొందాలంటే..?



దేశంలో తక్కువ ఆదాయ కుటుంబాలకు మైక్రోఫైనాన్స్ రుణాలు కీలక ఆర్థిక సహాయంగా నిలుస్తున్నాయి. సాధారణ బ్యాంకు రుణాలు పొందలేని వర్గాలకు ఇవి చిన్న వ్యాపారాలు ప్రారంభించడానికి, విద్యా, అత్యవసర ఖర్చులకు ఉపయోగపడుతున్నాయి. తిరిగి చెల్లింపులో సౌలభ్యం, ముందస్తు చెల్లింపుకు జరిమానా లేకపోవడం వంటి ప్రయోజనాలున్నాయి. దేశంలో తక్కువ ఆదాయ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు మైక్రోఫైనాన్స్ రుణాలు కీలకంగా మారుతున్నాయి. సాధారణ బ్యాంకు రుణాలు పొందలేని వర్గాలకు ఈ రుణాలు ప్రత్యేకంగా ఉపయోగపడుతున్నాయని ఆర్థిక వర్గాలు చెబుతున్నాయి. తక్కువ ఆదాయం ఉన్న కుటుంబాలు చిన్న వ్యాపారం ప్రారంభించడానికి, అత్యవసర ఖర్చులు తీర్చడానికి, పిల్లల విద్యా ఫీజులు చెల్లించడానికి ఈ రుణాలను ఎక్కువగా వినియోగిస్తున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) నిర్వచనం ప్రకారం.. మైక్రోఫైనాన్స్ రుణం అంటే ఎటువంటి పూచీకత్తు లేకుండా తక్కువ ఆదాయ కుటుంబాలకు ఇచ్చే చిన్న రుణం. వార్షిక ఆదాయం రూ.3 లక్షల వరకు ఉన్న కుటుంబాలు దీనికి అర్హులు. రుణానికి భూమి, ఇల్లు, బంగారం వంటి ఆస్తులను భద్రతగా పెట్టాల్సిన అవసరం ఉండదు. ఒకవేళ సెక్యూరిటీ తీసుకుంటే అది మైక్రోఫైనాన్స్ కేటగిరీలోకి రాదు ఈ రుణాల పరిధిలో విద్యా రుణాలు, అత్యవసర అవసరాల రుణాలు, వ్యవసాయ రుణాలు, ఆదాయం పెంచే రుణాలు, వినియోగ వస్తువుల కొనుగోలు రుణాలు, చిన్న వ్యాపార రుణాలు వంటి విభాగాలు ఉంటాయి. సాధారణంగా రుణ పరిమితి రూ.10,000 నుంచి రూ.1.25 లక్షల వరకు ఉంటుంది. తిరిగి చెల్లింపు కాలం సాధారణంగా ఒకటి నుంచి మూడు సంవత్సరాల మధ్య ఉంటుంది. వాయిదా చెల్లింపులో కూడా సౌలభ్యం కల్పించారు. వారానికోసారి లేదా నెలవారీగా చెల్లించే అవకాశం ఉంటుంది. అయితే మొత్తం ఇంటి ఆదాయంలో వాయిదా భారము 50 శాతం మించకూడదని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. ముందస్తు చెల్లింపుపై ఎలాంటి జరిమానా లేకపోవడం మరో ప్రయోజనం. వడ్డీ రేట్లపై స్థిర పరిమితి లేకపోయినా, సంస్థలు అనవసరంగా అధిక వడ్డీ వసూలు చేయరాదని ఆర్‌బీఐ మార్గదర్శకాలు చెబుతున్నాయి. వడ్డీ నిర్ణయం సంస్థ బోర్డు ఆమోదించిన విధానం ప్రకారం నిధుల ఖర్చు, ప్రమాదం, నిర్వహణ వ్యయం ఆధారంగా నిర్ణయించాలి. బ్యాంకులు, చిన్న ఆర్థిక బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, చీదీఖీజలు, NBFC-MFIలు, సహకార బ్యాంకులు, స్వయం సహాయక బృందాలు, ఎన్‌జీఓలు వంటి ఆర్‌బీఐ నియంత్రిత సంస్థలు మాత్రమే ఈ రుణాలను అందించగలవని స్పష్టం చేసింది.

# కొత్త డ్రైవింగ్ లైసెన్స్ రూల్స్.. ఆ పాయింట్లు తగ్గితే పూర్తిగా లైసెన్స్ క్యాన్సిల్.. కేంద్రం కొత్త రూల్స్




కేంద్ర ప్రభుత్వం త్వరలో కొత్త రూల్ తీసుకురాబోతుంది. ఇక నుంచి డ్రైవింగ్ లైసెన్స్ నిబంధనలను కఠినతరం చేయనుంది. ఎవరైనా ట్రాఫిక్ ఉల్లంఘనలకు ఎక్కువగా పాల్పడితే పూర్తిగా డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయనుంది. త్వరలో కొత్త విధానాన్ని అమల్లోకి తీసుకురానున్నట్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం త్వరలో బిగ్ షాకివ్వనుంది. త్వరలోనే కొత్త డ్రైవింగ్ లైసెన్స్ నిబంధనలను తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు కఠిన నిబంధనలను అమలు చేసేందుకు రంగం సిద్ధమవుతోంది. ఇక నుంచి ట్రాఫిక్ నిబంధనలకు పాల్పడేవారికి గ్రేడింగ్ పాయింట్ల విధానం అమలు చేయనుంది. అంటే మీరు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినప్పుడల్లా పాయింట్లను తగ్గించేస్తూ ఉంటారు. చివరికి అన్నీ పాయింట్లు తగ్గిపోయిన తర్వాత మీ డ్రైవింగ్ లైసెన్స్ ఆరు నెలల పాటు నిషేధించడం లేదా పూర్తిగా రద్దు చేయడం లాంటివి చేస్తారు. గురువారం జరిగిన సీఐఐ క్లాన్‌కేవ్ సమావేశంలో కేంద్ర రోడ్డు, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఈ గ్రేడింగ్ పాయింట్ల విధానం గురించి వివరాలు వెల్లడించారు. దీని గురించి పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.

**డ్రైవింగ్ లైసెన్స్ రద్దు**

త్వరలో దేశంలో డ్రైవింగ్ లైసెన్స్ రూల్స్ పూర్తిగా మారనున్నాయి. ట్రాఫిక్ నిబంధనలు ప్రజలందరూ పాటించడంతో పాటు రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కఠిన రూల్స్ కేంద్రం ప్రవేశపెట్టేందుకు సిద్దమవుతోంది. ఇందులో భాగంగా డ్రైవింగ్ లైసెన్స్‌కు గ్రేడ్ పాయింట్ల విధానాన్ని అమలు చేయనుంది. ఈ విధానం ఎలా పనిచేస్తుందంటే.. ప్రతీ డ్రైవింగ్ లైసెన్స్‌కు పాయింట్లు కేటాయిస్తారు. మీరు ఏదైనా ట్రాఫిక్ ఉల్లంఘనకు పాల్పడినప్పుడల్లా పాయింట్లు తగ్గుతూ వస్తాయి. ఇలా ట్రాఫిక్ ఉల్లంఘనలు ఎక్కువై పాయింట్లు అన్నీ కోల్పోయినప్పుడు అధికారులు చివరికి డ్రైవింగ్ లైసెన్స్‌ను రద్దు చేస్తారు. ఈ విధానాన్ని త్వరలోనే అమల్లోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు నితిన్ గడ్కరీ వెల్లడించారు. ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రజలకు భయం, గౌరవం ఉండటం లేదని, అందువల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

**త్వరలోనే కొత్త రూల్స్**

గ్రేడ్ పాయింట్లు అన్నీ కోల్పోయిన తర్వాత ఆరు నెలల పాటు డ్రైవింగ్ లైసెన్స్‌పై నిషేధం విధిస్తారు. అలాగే పూర్తిగా రద్దు చేసే అవకాశం కూడా ఉంటుంది. త్వరలోనే ఈ రూల్స్‌ను అమలు చేస్తామని నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. ఇక దేశంలో ప్రతీ ఏడాది 1.8 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని, భారతదేశంలో ఎక్కువ మరణాలు జరుగుతున్నాయన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడటం ప్రభుత్వ విధి అని, అందుకే నివారణకు అనేక చర్యలు తీసుకుంటామన్నారు.

# అయ్యబాబోయ్.. 2026 చివరి నాటికి ఊహించని రేంజ్‌కు బంగారం ధర..! ఎంతో తెలిస్తే నోరెళ్లబెడతారు..



బంగారం కొనాలనుకుంటున్నారా.. రేట్లు తగ్గుతాయని వెయిట్ చేస్తున్నారా? అయితే మీకు షాకింగ్ న్యూస్.. త్వరలో బంగారం ధరలు ఊహించని రేంజ్‌లో పెరగబోతున్నాయని ఇన్వెస్ట్‌మెంట్ దిగ్గజం జీ.పీ. మోర్గాన్ హెచ్చరించింది. 2026 నాటికి అంతర్జాతీయ మార్కెట్‌లో వచ్చే మార్పుల వల్ల మన దేశంలో తులం బంగారం ఎంత ఉంటుందో తెలుసా.. బంగారం అంటే భారతీయులకు ఎంతో సెంటిమెంట్. పండగైనా, శుభకార్యమైన బంగారం కొనాల్సిందే. అయితే గత కొన్ని రోజులుగా బంగారం ధరలు ఆకాశాన్నంటుతూ ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి. అయితే 2026లో బంగారం ధరలు తగ్గుతాయని చాలా మంది ఆశతో ఎదురుచూస్తున్నారు.అయితే ఈ వార్త మీకు షాకింగ్ గురిచేయవచ్చు. ప్రపంచ ప్రఖ్యాత ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ జీ.పీ. మోర్గాన్ బంగారం ధరలపై సంచలన నివేదికను విడుదల చేసింది. ఇప్పుడు కనిపిస్తున్న ధరల పెరుగుదల కేవలం ఆరంభం మాత్రమేనని, అసలైన గోల్డ్ రష్ ముందుందని స్పష్టం చేసింది.

**2026 నాటికి ఊహించని పెరుగుదల..**

ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ బంగారం ధర సుమారు 5,200 డాలర్ల వద్ద ఉంది. అయితే మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితులు, ఆర్థిక అనిశ్చితి వల్ల ఇది ఏకంగా 6,300 డాలర్లకు మార్కును చేరుకుంటుందని జె.పి. మోర్గాన్ అంచనా వేసింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు పెరిగితే.. దాని ప్రభావం భారత్‌పై భారీగా ఉంటుంది. ప్రస్తుతం ఒక సావరిన్ (8 గ్రాములు) బంగారం ధర రూ. 1,19,360 పలుకుతుండగా, జేపీ మోర్గాన్ అంచనాల ప్రకారం.. భవిష్యత్తులో మన దేశంలో 10 గ్రాముల బంగారం ధర సుమారు రూ. 2 లక్షలకు చేరే ప్రమాదం ఉంది. అంటే ఒక గ్రాము బంగారం కొనడానికి కూడా సామాన్యులు వేల రూపాయలు వెచ్చించాల్సి ఉంటుంది.

**ధరలు ఎందుకు పెరుగుతున్నాయి?**

అమెరికాలో వడ్డీ రేట్ల తగ్గింపు సంకేతాలు బంగారం వైపు పెట్టుబడిదారులను మళ్లిస్తున్నాయి. యుద్ధ వాతావరణం, ఆర్థిక మందగమనం ఉన్నప్పుడు పెట్టుబడిదారులు బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తారు. దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు ఇది శుభవార్త అయినప్పటికీ, ఆభరణాల కోసం కొనేవారికి ఇది భారమే. ధరలు తగ్గుతాయని ఆశించి వేచి చూస్తే, మున్ముందు మరింత ఎక్కువ ధరకు కొనాల్సి రావచ్చు. అందుకే బంగారం కొనాలనుకునే వారు ఇప్పుడే ప్లాన్ చేసుకోవడం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు.

# విమాన ప్రయాణికులకు గుడ్ న్యూస్.. రీఫండ్ రూల్స్‌లో మార్పులు.. 48 గంటల్లోపు క్యాన్సిల్ చేస్తే..



విమాన ప్రయాణికులకు డీజీసీఏ శుభవార్త అందించింది. ఇండిగో సంక్షోభం క్రమంలో ప్రయాణికులు రీఫండ్ పొందటంలో ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. చాలామందికి సకాలంలో రీఫండ్ లభించలేదు. ఈ క్రమంలో డీజీసీఏ కొత్త రూల్స్ తీసుకొచ్చింది. ఇక నుంచి ప్రయాణికులకు ఉపయోగపడేలా క్యాన్సిలేషన్ రూల్స్ మార్చింది. విమాన ప్రయాణికులకు శుభవార్త. ఫ్లైట్ టికెట్ క్యాన్సిలేషన్, రీఫండ్ రూల్స్ మారాయి. ఈ మేరకు ఇప్పటివరకు ఉన్న నిబంధనల్లో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (ఐ+జూ) కీలక మార్పులు చేసింది. విమాన టికెట్లను ప్రయాణికులు రద్దు చేసుకునే సమయంలో టికెట్ రీఫండ్‌కి సంబంధించిన నియమాలను డీజీసీఏ సవరించింది. ఇక నుంచి ప్రయాణికులు ఫ్లైట్ బయల్దేరే షెడ్యూల్ సమాయానికి 48 గంటల్లోపు టికెట్ క్యాన్సిల్ చేసుకోవచ్చు. ఎలాంటి అదనపు ఛార్జీలను చెల్లించాల్సిన అవసరం లేకుండా ఉచితంగా టికెట్ క్యాన్సిల్ చేసుకోవచ్చు. విమానాల రద్దు, షెడ్యూల్స్‌లో మార్పులు జరిగినప్పుడు ప్రయాణికులు నష్టపోకూడదనే కారణంతో రీఫండ్ నిబంధనలను సవరిస్తూ తాజాగా నిర్ణయం తీసుకుంది.

**క్యాన్సిలేషన్ నిబంధనలు మార్పు**

ఫ్లైట్ టికెట్ బుక్ చేసుకున్నాక 48 గంటల్లోపు క్యాన్సిల్ చేసుకోవచ్చు.. ఇందుకు ఎటువంటి ఎక్స్‌ట్రా చార్జీలు చెల్లించాల్సిన అవసం లేదు

విమానయాన సంస్థలు 14 రోజుల్లోపు రీఫండ్ ప్రాసెస్ పూర్తి చేయాలి

టికెట్ బుక్ చేసుకున్న తర్వాత 24 గంటల్లోపు సాధారణ పేరు మార్చుకునేందుకు ఎలాంటి ఛార్జ్ విధించకూడదు

ఎయిర్‌లైన్ సొంత వెబ్ సైట్, యాప్‌ల ఆధారంగా చేసుకున్న బుకింగ్స్‌కు ఈ రూల్స్ వర్తిస్తాయి

ఇక ట్రావెల్ ఏజెంట్లు, థర్డ్ పార్టీ పోర్టల్స్ ద్వారా టికెట్లు కొనుగోలు చేస్తే 14 పని దినాల్లోపు రీఫండ్ ఇవ్వాల్సి ఉంటుంది

**మార్పులు ఎందుకంటే..**

ఇటీవల ఇండిగో సంక్షోభం క్రమంలో వేలాది విమానాలు రద్దు కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. రీఫండ్ రావడంలో జాప్యం జరగడంతో ప్రయాణికులు నష్టపోయారు. ఈ క్రమంలో విమానయాన సంస్థలు రీఫండ్స్ సరిగ్గా ఇవ్వడం లేదంటూ డీజీసీఏకి చాలామంది ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో డీజీసీఏ ఈ కొత్త రీఫండ్ నిబంధనలను ప్రవేశపెట్టింది. ఇవి ప్రయాణికులు సులభంగా రీఫండ్ పొందటంలో ఉపయోగపడనున్నాయి. 48 గంటల్లోపు క్యాన్సిల్ చేసుకుంటే ఎలాంటి ఛార్జీలు ఉండకపోవడం వల్ల ప్రయాణికులు ప్రణాళికలను పునరాలించుకోవడానికి స్వల్ప గ్రేస్ పీరియడ్ పొందుతారు. ఇక టికెట్లలో పేర్ల స్పెల్లింగ్ మిస్టేక్ ఉంటే 24 గంటల్లోపు ఎలాంటి అదనపు ఛార్జీలు తీసుకోకుండా ప్రయాణికులకు అవకాశం కలగనుంది. ఇది కూడా దేశంలోని విమాన ప్రయాణికులకు ఊరట కలిగించే అంశమని చెప్పవచ్చు. గత ఏడాది డిసెంబర్‌లో ఇండిగో సంక్షోభం తర్వాత డీజీసీఏ ఈ నిర్ణయాలు అమల్లోకి తెచ్చింది. ఆ సంక్షోభం నుంచి ఎదుర్కొన్న పాఠాలతో ప్రయాణికులకు ఉపయోగపడేలా ఈ కొత్త రూల్స్ తీసుసుకొచ్చింది. ఇప్పటివరకు ఫ్లైట్ టికెట్ క్యాన్సిల్ చేసుకుంటే ఛార్జీలు విధించేవారు. ఇప్పటినుంచి ఇక ఎలాంటి ఛార్జీలు ఉండవు.

# ద్రవ్యోల్బణం అంటే ఏంటి? అది మన డబ్బుపై ఎలాంటి ప్రభావం చూపుతుందంటే?





ద్రవ్యోల్బణం అంటే వస్తువులు, సేవల ధరలు పెరగడం. ఇది సామాన్యుడి కొనుగోలు శక్తిని తగ్గిస్తుంది, జీవన వ్యయాన్ని పెంచుతుంది. మీ సంపాదనతో తక్కువ వస్తువులే కొనగలుగుతారు, దీనివల్ల కుటుంబ ఖర్చులు పెరిగి పొదుపు తగ్గుతుంది. ఆహారం, ఇంధనం వంటి నిత్యావసరాల ధరలు పెరిగితే మధ్యతరగతిపై భారం పెరుగుతుంది. దేశ ఆర్థిక వ్యవస్థలో తరచుగా వినిపించే పదం ద్రవ్యోల్బణం. అయితే అసలు ద్రవ్యోల్బణం అంటే ఏంటి? ఇది సామాన్యుడి రోజువారీ జీవితంపై ఎలా ప్రభావం చూపుతుంది? అనే ప్రశ్నలు ప్రజల్లో ఎక్కువగా వినిపిస్తున్నాయి. నిపుణుల వివరణ ప్రకారం.. మార్కెట్లో వస్తువులు, సేవల ధరలు కాలక్రమేణా పెరగడాన్ని ద్రవ్యోల్బణం అంటారు. అంటే ఈరోజు రూ.100కు కొనుగోలు చేసే వస్తువు కొంతకాలం తర్వాత రూ.110 లేదా అంతకంటే ఎక్కువ కావడం ద్రవ్యోల్బణానికి ఉదాహరణ. ద్రవ్యోల్బణం పెరిగితే మొదట ప్రభావం పడేది సామాన్యుడి కొనుగోలు శక్తిపై. జీతం అదే స్థాయిలో ఉన్నా, వస్తువుల ధరలు పెరగడంతో అదే డబ్బుతో తక్కువ వస్తువులు మాత్రమే కొనగలుగుతారు. దీనివల్ల కుటుంబ ఖర్చులు పెరిగి పొదుపు తగ్గిపోతుంది. ముఖ్యంగా మధ్యతరగతి, తక్కువ ఆదాయ వర్గాలపై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఆహారం, ఇంధనం, అద్దె, విద్య, వైద్యం వంటి అవసరాల ధరలు పెరిగితే గృహ బడ్జెట్ కుదేలవుతుంది. ఉదాహరణకు కూరగాయలు లేదా పెట్రోల్ ధరలు పెరిగితే దాని ప్రభావం నేరుగా ప్రతి కుటుంబానికి తాకుతుంది. రవాణా ఖర్చులు పెరగడం వల్ల ఇతర వస్తువుల ధరలు కూడా పెరిగే అవకాశం ఉంటుంది. అయితే ద్రవ్యోల్బణం పూర్తిగా ప్రతికూలం మాత్రమే కాదు. మితమైన స్థాయిలో ఉన్నప్పుడు ఇది ఆర్థిక వ్యవస్థలో డిమాండ్ పెరుగుదలకు సంకేతంగా పరిగణిస్తారు. కానీ అధిక స్థాయికి చేరితే జీవన వ్యయం భారంగా మారుతుంది. అందుకే కేంద్ర బ్యాంకులు వడ్డీ రేట్ల మార్పులు వంటి చర్యల ద్వారా ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు ప్రయత్నిస్తుంటాయి. మొత్తంగా చూస్తే, ద్రవ్యోల్బణం పెరుగుదల సామాన్యుడి జేబుపై నేరుగా ప్రభావం చూపుతుంది. కాబట్టి ఖర్చులను ప్లాన్ చేసుకోవడం, పొదుపు అలవాటు పెంచుకోవడం, దీర్ఘకాల పెట్టుబడులు పెట్టడం వంటి చర్యలు తీసుకోవాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.




# రాఖీ పండక్కి భోగి

కథానాయకుడు శర్వానంద్.. దర్శకుడు సంపత్ నంది కలయికలో 'భోగి' పేరుతో ఓ పాన్ ఇండియా చిత్రం ముస్తాబవుతోంది. కేకే రాధామోహన్ నిర్మాత. అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి కథానాయికలు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా రక్షా బంధన్ సందర్భంగా ఆగస్టు 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటిస్తూ బుధవారం ఫస్ట్‌లుక్‌ని పంచుకుంది. సాధారణంగా చాక్లెట్‌బాయ్‌లా ప్రేమకథల్లో ఒదిగిపోయే శర్వా.. ఈ సినిమాలో తను పోషిస్తోన్న గంగ పాత్ర కోసం ఓ కొత్త మేకోవర్‌ని చూపించారు. మాసిన జుట్టు.. డార్క్ స్కిన్.. గుబురు మీసాలతో చేతిలో కత్తి పట్టుకుని రగ్గడ్ లుక్‌లో కనిపించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో సిద్ధం చేసిన భారీ సెట్‌లో రెండు యాక్షన్ ఘట్టాల్ని తెరకెక్కిస్తున్నారు. 1960ల నాటి ఉత్తర తెలంగాణ – మహారాష్ట్ర సరిహద్దుల్లో సాగే ఆసక్తికర కథతో పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా దీన్ని రూపొందిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, ఛాయాగ్రహణం: కిశోర్ కుమార్ మన్నె.



# వృషకర్మ ప్రపంచంలోకి ఆ రోజే

'తండేల్' విజయం తర్వాత కథానాయకుడు నాగచైతన్య నుంచి రానున్న సినిమా 'వృషకర్మ'. 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు తెరకెక్కిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని సుకుమార్ రైటింగ్స్, శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర సంస్థలు నిర్మిస్తున్నాయి. మీనాక్షి చౌదరి కథానాయిక. ముగింపు దశలో ఉన్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే ఈ చిత్ర గ్లింప్స్‌ను మార్చి 5న విడుదల చేయనున్నట్లు బుధవారం ప్రకటించారు. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను నెట్టింట పంచుకున్నారు. ఈ గ్లింప్స్‌తో ఈ చిత్ర ప్రపంచాన్ని.. దీని కథను ప్రేక్షకులకు పరిచయం చేయనుంది చిత్రబృందం. చైతూ ఈ యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్‌లో అర్జున్ అనే నిధి అన్వేషకుడిగా అలరించనున్నారు. ఈ చిత్రానికి అజనీష్ లోక్‌నాథ్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.



# ఆలోటు తీరింది: రాజమౌళి

"బాహుబలి', 'ఈగ' లాంటి సినిమాలు చేస్తున్నప్పుడు మన దగ్గర మోషన్ క్యాప్చర్ సాంకేతికత అందుబాటులో ఉంటే బాగుండేదని అనుకునేవాణ్ని" అని దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి అన్నారు. ఇప్పుడా సాంకేతికత అన్నపూర్ణ స్టూడియోలో అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ఇప్పటికే 'వారణాసి' సినిమా కోసం అన్నపూర్ణలోని ఈ మోషన్ క్యాప్చర్ టెక్నాలజీని వాడి కీలక సన్నివేశాలు తీశామని.. అవి అద్భుతంగా వచ్చాయని తెలియజేశారు. ఆయన ఇటీవల హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోలో ఏ అండ్ ఎం మోషన్ క్యాప్చర్ ల్యాబ్‌ను ఆవిష్కరించారు. ఈ సాంకేతికతను అన్నపూర్ణ సంస్థ, శోభు యార్లగడ్డ మిహిరా విజువల్ ల్యాబ్స్, హాలీవుడ్ కంపెనీ యానిమాట్రిక్ ఫిల్మ్ డిజైన్ సంయుక్తంగా అందుబాటులోకి తెచ్చాయి. ఈ సందర్భంగా దర్శకుడు రాజమౌళి మాట్లాడుతూ.. "భారతదేశంలో ప్రపంచ స్థాయి సాంకేతిక నిపుణులు ఉన్నారు. కానీ, ఆ అధునాతన సౌకర్యాలు ఇక్కడ లేవు. కానీ, ఇప్పుడా లోటు ఏ అండ్ ఎంతో తీరిపోయింది. దీని ద్వారా ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ ఆలోచనాధోరణిని అత్యుత్తమ స్థాయికి తీసుకెళ్లొచ్చు. నేను ప్రపంచవ్యాప్తంగా చూసిన మోషన్ క్యాప్ ల్యాబ్‌లలో ఏ అండ్ ఎం అత్యంత కచ్చితమైనది. పని తీరు చాలా గొప్పది. 'వారణాసి'లోని కీలక సీన్స్ ఇక్కడే షూట్ చేశాం. ఫలితాలు అద్భుతంగా వచ్చాయి" అన్నారు."ఇప్పుడు భారత సినిమా ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తోంది. ఇదింకా ఎత్తుకు చేరాలి" అన్నారు అన్నపూర్ణ స్టూడియోస్ అధినేత, హీరో నాగార్జున. ఈ కార్యక్రమంలో శోభు యార్లగడ్డ, బ్రెట్ ఇనెసన్ తదితరులు పాల్గొన్నారు.



# 'బేబీ' ఫేమ్ వైష్ణవి చైతన్య కోలీవుడ్ ఎంట్రీ.. జీవీ ప్రకాష్ సరసన హీరోయిన్ ఛాన్స్

బేబీ' చిత్రంతో ఓవర్‌నైట్ స్టార్‌డమ్ తెచ్చుకున్న నటి వైష్ణవి చైతన్య.. కోలీవుడ్ ఎంట్రీకి రెడీ అవుతున్నట్టు తెలుస్తోంది. సంగీత దర్శకుడిగానే కాక నటుడిగానూ బిజీగా ఉన్న జీవీ ప్రకాష్, ప్రస్తుతం వరుసగా వినూత్న చిత్రాల్లో నటిస్తున్నాడు. ఆయన హీరోగా విఘ్నేష్ కార్తిక్ దర్శకత్వంలో రూపొందుతున్న కొత్త సినిమాలో వైష్ణవి చైతన్యను హీరోయిన్‌గా ఎంపిక చేసినట్లు సమాచారం.

గతంలో అజిత్ హీరోగా వచ్చిన 'వలిమై' చిత్రంలో చిన్న పాత్రలో మెరిసిన వైష్ణవి.. ఇప్పుడు జీవీ ప్రకాష్? సినిమాతో హీరోయిన్‌గా పూర్తి స్థాయిలో కోలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతోంది. ఇక లవ్ మీ, జాక్ చిత్రాల్లో నటించిన వైష్ణవికి ఆశించిన స్థాయి విజయాలు రాలేదు. ప్రస్తుతం 'బేబి' కాంబినేషన్‌ను రిపీట్ చేస్తూ ఆనంద్ దేవరకొండకు జంటగా 'ఎపిక్' చిత్రంలో నటిస్తోంది. ఇందులో ఆమె కడలి అనే పాత్ర పోషిస్తోంది. '90స్' వెబ్ సిరీస్ ఫేమ్ ఆదిత్య హసన్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్మెంట్స్ నిర్మిస్తోంది.




# 'పెద్ది' క్రేజీ అప్‌డేట్ ఇచ్చిన చిత్ర బృందం.. సెకండ్ సింగిల్ ఎప్పుడంటే?

'చికిరి చికిరి' అంటూ అటు యూత్‌ను, ఇటు సోషల్ మీడియాను ఓ ఊపు ఊపేశారు రామ్ చరణ్ . పాటలో చరణ్ వేసిన హుక్ స్టెప్‌ను ఎంతమంది రీక్రియేట్ చేశారో లెక్కేలేదు. ఇప్పుడు అలాంటి మ్యాజిక్ మరోసారి చేయడానికి సిద్ధమవుతున్నారు. ఆయన కథానాయకుడిగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'పెద్ది' జాన్వీ కపూర్ కథానాయిక. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ సినిమా నుంచి మరో పాట యువతను ఆకట్టుకోవడానికి సిద్ధమైంది.'నీ అయ్య వడ్డీ... నీ బిడ్డ కడితే నువ్వేమి పొడిచావనే!! రై రై రారా రై రై రారా..' అంటూ సాగే పాటను మార్చి 2న విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ రామ్ చరణ్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. "ఈ పాట మిమ్మల్ని మరింత ఉత్తేజితం చేస్తుంది" అని పేర్కొన్నారు. తొలుత అనుకున్న షెడ్యూల్ ప్రకారం ఈ మూవీ మార్చి 27న విడుదల కావాల్సి ఉంది. ఇంకా కొంత భాగం షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు పెండింగ్ ఉండటంతో ఏప్రిల్ 30కి వాయిదా పడింది. మరోవైపు 'చికిరి చికిరి' పాట రికార్డులు కొనసాగుతూనే ఉన్నాయి. తెలుగు లిరికల్ వీడియో ఇప్పటికే 175 మిలియన్ల వ్యూస్ దాటేసింది.

# ఫ్యాన్స్‌కు ఫుల్ మాస్ ట్రీట్..

## ఐదోసారి అదే దర్శకుడితో అజిత్ కుమార్



కోలీవుడ్ స్టార్ అజిత్ కుమార్, మాస్ డైరెక్టర్ శివ కాంబినేషన్ అనగానే వీరం, వేదాళం, వివేగం, విశ్వాసం వంటి బ్లాక్ బస్టర్ సినిమాలు గుర్తొస్తాయి. ఇప్పుడు మరోసారి ఈ సక్సెస్‌ఫుల్ జోడీ బాక్సాఫీస్ వద్ద సందడి చేసేందుకు సిద్ధమవుతోంది. అజిత్ తన 65వ ప్రాజెక్ట్ కోసం మరోసారి శివకే మొగ్గు చూపినట్లు కోలీవుడ్ సమాచారం.ఇటీవలే ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన శివ, అజిత్‌తో తన తదుపరి చిత్రం గురించి స్పందించారు. అభిమానులు చాలా కాలంగా తమ కాంబినేషన్ కోసం ఎదురుచూస్తున్నారని, సరైన సమయంలో దీనిపై అధికారిక ప్రకటన వస్తుందని చెప్పారు.ఈసారి స్టోరీ విషయంలో ఓ కొత్త ప్రయోగాన్ని చేయబోతున్నామని శివ హింట్ ఇచ్చారు. సూర్య హీరోగా శివ తీసిన 'కంగువ' చిత్రం డిజాస్టర్ అయింది. ఈ నేపథ్యంలో అజిత్‌తో ఎలాంటి సినిమా చేయబోతున్నాడా అనే ఆసక్తి నెలకొంది.

# క్రేజీ మల్టీస్టారర్.. ప్రకటించిన అనిల్ రావిపూడి



చిరంజీవితో 'మన శంకరవరప్రసాద్ గారు' తర్వాత దర్శకుడు అనిల్ రావిపూడి చేయబోయే సినిమాపై సినీ ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఇప్పటివరకూ చేయని సరికొత్త కథాంశంతో సినిమా ఉంటుందని ఇప్పటికే ఆయన ప్రకటించారు. ఈ క్రమంలో తన కొత్త సినిమా వివరాలను వెల్లడించారు. వెంకటేశ్ కల్యాణ్‌రామ్ ప్రధాన పాత్రల్లో తన తర్వాతి చిత్రాన్ని చేస్తున్నట్లు గురువారం అనిల్ ప్రకటించారు."మొదటి 'వంద కోట్ల బొమ్మ' కొట్టిన హీరో వెంకటేశ్ గారితో.. 'మొదటిసారి బొమ్మ' తీసే అవకాశం ఇచ్చిన హీరో నందమూరి కల్యాణ్‌రామ్ గారితో కలిసి 2027 మొదటి పండగకి మీ, ముందుకు వస్తున్నాం"

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com